# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 331, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) బుధవారం - 12 - ఫిబ్రవరి - 2025


## సర్వే అంటున్న కేటీఆర్.. చెల్లి కవితను చూసి నేర్చుకోవాలి



- రీ సర్వే చేయాలంటే.. కేటీఆర్, ఆయన కుటుంబం దరఖాస్తు చేసుకోవాలి
- సర్వే, ప్రొఫార్మాలో ఎక్కడ తప్పులు జరిగాయో కేటీఆర్ చెప్పాలి
- ఎమ్మెల్యేలలో అసంతృప్తి అనేది నాకు తెలీదు..
- నేను ఎవరిని ఎంకరేజ్ చేయడంలేదు.

హైదరాబాద్ : సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కొండా సురేఖ కౌంటర్ ఇచ్చారు. రీ సర్వే చేయాలంటే.. కేటీఆర్, ఆయన కుటుంబం దరఖాస్తు చేసుకోవాలి. సర్వే అంటున్న కేటీఆర్.. చెల్లి కవితను చూసి నేర్చుకోవాలి. సర్వే, ప్రొఫార్మాలో ఎక్కడ తప్పులు జరిగాయో మిగతా..2లో




## మధ్యప్రదేశ్ లో రోడ్డు ప్రమాదం.. ఏడుగురు హైదరాబాదీల దుర్మరణం

- కుంభమేళా నుంచి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం
- నాచారం నుంచి మినీ బస్సులో కుంభమేళాకు వెళ్లిన 12 మంది
- మంగళవారం ఉదయం జబల్ పూర్ సమీపంలో లారీని ఢీ కొట్టిన మినీ బస్సు

## ‘ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్లలో కొన్ని లోపాలున్నాయి’



- రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలిచారు, సోదరుడిగా నేనూ అండగా నిలుస్తా!
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మంద కృష్ణ మాదిగ భేటీ
- రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మేలు చేస్తానని సీఎం చెప్పారన్న మంద కృష్ణ
- ఎస్సీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా పోరాటం కొనసాగుతోందని వ్యాఖ్య



హైదరాబాద్: ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లలో కొన్ని లోపాలున్నాయన్నారు ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ. దీనిలో భాగంగానే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలతో సమావేశమైనట్లు మందకృష్ణ తెలిపారు. సీఎం రేవంత్‌తో సుదీర్ఘంగా చర్చించిన తర్వాత సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కలిసినట్లు మీడియాకు తెలిపారు.. ‘గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతుంది. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీ లో తీర్మానం చేసిన సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు. వర్గీకరణను స్వాగతిస్తున్నాం...కానీ వర్గీకరణ, రిజర్వేషన్లలో కొన్ని లోపాలు ఉన్నాయి. వెనకబడిన కులాలను ఏ గ్రూప్ లో కలపాలి అనేదానిపై సీఎం రేవంత్‌తో చర్చించాం. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను ఏ,బీ,సీలుగా వర్గీకరణ చేసింది. దీనివల్ల కొన్ని కులాలకు అన్యాయం జరుగుతోంది. ఎస్సీలలో అత్యధికంగా మాదిగలు ఉన్నారు.ఎస్సీ వర్గీకరణలో ప్రభుత్వం ఆమోదించిన నివేదికలో లోపాలను సవరించి అన్ని కులాలకు న్యాయం చేయాలని కోరుతున్నాం.కొన్ని కులాలు జనాభా లేక పోయినా వారిని మొదటి గ్రూప్‌లో ఒక శాతం రిజర్వేషన్ల ఇచ్చారు. వెనకబడిన మాదిగ కులానికి రిజర్వేషన్లు అన్యాయం జరిగింది. ఎక్కువ జనాభా ఉన్న నేతకానీలను మాలలు ఉన్న సి గ్రూప్ లో మిగతా..2లో

## పంజాబ్ సీఎంను మార్చేయబోతున్నారా?

- సీఎం భగవంత్ మాన్ విషయంలో ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద కేజ్రీవాల్ అసంతృప్తి
- హామీల అమలులో మాన్ ఘోరంగా విఫలమయ్యారు
- పంజాబ్ ఆప్‌లో ఎలాంటి మార్పు ఉండబోదు
- ఢిల్లీ ఫలితాల తర్వాత పంజాబ్ యూనిట్ మా పార్టీ కన్వీనర్‌ను కలవాలనుకుంది





న్యూఢిల్లీ: ఢిల్లీ ఫలితం నేపథ్యంలో.. పొరుగున్న ఉన్న పంజాబ్ ముఖ్యమంత్రిని అక్కడి అధికార ఆమ్‌ఆద్మీ పార్టీ మార్చేయబోతోందంటూ ప్రచారం నడుస్తోంది. ప్రస్తుత సీఎం భగవంత్ మాన్ విషయంలో ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద కేజ్రీవాల్ అసంతృప్తిగా మిగతా..2లో

## మధ్యప్రదేశ్ రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ వాసుల మృతి... రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి




- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ముఖ్యమంత్రి
- జబల్‌పూర్ కలెక్టర్, ఎస్పీలకు ఫోన్ చేసిన బండి సంజయ్‌త
- అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశం




## వణికిస్తున్న బర్డ్‌ఫ్లూ.. చికెన్ షాపుల మూసివేతకు ఆదేశాలు

- గోదావరి జిల్లాలను బర్డ్‌ఫ్లూ వణికిస్తోంది
- కోవిడ్ పరిస్థితుల్ని బర్డ్ ఫ్లూ రెడ్ జోన్ ప్రాంతం తలపిస్తోంది
- బర్డ్ ఫ్లూ సోకిన పౌల్ట్రీ ఫామ్ కిలోమీటర్ దూరం వరకు అధికారులు ఆంక్షలు
- వ్యాధి సోకిన, హెచ్చరిక జోన్ (0–10 కి.మీ) లోపల, వెలుపల కోళ్లు, గుడ్ల రవాణా నిషేధం

## మమ్మల్ని కవ్విస్తే ఫలితం తీవ్రంగా ఉంటుంది..

### అమెరికాకు కిమ్ వార్నింగ్



సౌత్ కొరియా జలాల్లో అమెరికా సబ్ మెరైన్ నిలపడంపై ఆగ్రహం

కొరియా ద్వీపకల్పంలో సైనిక ఘర్షణ జరగొచ్చంటూ హెచ్చరిక

## హమాస్ కు మరోసారి సీరియస్ వార్నింగ్ ఇచ్చిన ట్రంప్




బందీలను వదిలిపెట్టేందుకు ట్రంప్ డెడ్ లైన్

శనివారం నాటికి అందరినీ వదిలిపెట్టాలని సూచన

డెడ్ లైన్ దాటితే నరకం చూపిస్తానని హెచ్చరిక

# ఈ వేగం సరిపోదు ఇంకా స్పీడ్ పెంచాలి..

## అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు సీరియస్..! వారం రోజుల్లో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 2.64 లక్షల లావాదేవీలు

వాట్సాప్ గవర్నెన్స్‌లోకి టీటీడీ, రైల్వే సేవలు అందిస్తాం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని ప్రవేశపెట్టింది. వారం రోజుల వాట్సాప్ గవర్నెన్స్ పనితీరుపై సీఎం చంద్రబాబు రివ్యూ నిర్వహించారు. వారం రోజుల్లో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 2.64 లక్షల లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. త్వరలో వాట్సాప్ గవర్నెన్స్‌లోకి టీటీడీ, రైల్వే సేవలు అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. యూజర్ ఫ్రెండ్లీగా వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. మంత్రులు, అధికారులతో సమీక్షలో కీలక సూచనలు, ఆదేశాలు ఇచ్చారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ప్రభుత్వం ఎన్ని పనులు చేస్తున్నా.. కొందరు అధికారుల తీరుతో చెడ్డ పేరు వస్తోందన్నారు. ముఖ్యంగా పెన్షన్ల పంపిణీలో కొందరు అధికారులు వ్యవహరిస్తున్న తీరును తప్పుబట్టారు. అలాంటి వాళ్లు ప్రవర్తన మార్చుకోవాలన్నారు. ఇక ఫైళ్ల క్లియరెన్స్ విషయంలోనూ అధికారులు స్పీడ్ పెంచాలని ఆదేశించారు సీఎం చంద్రబాబు. ప్రజల బాధలను ఓపికతో వినాలి. సేవకులం అనే భావనతో పనిచేయాలన్నారు. టెక్నాలజీని అనుసంధానం చేసుకుంటూ అధికారులు పనిచేయాలన్నారు సీఎం చంద్రబాబు. వాట్సాప్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు రివ్యూ నిర్వహించారు. వారం రోజుల్లో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 2.64 లక్షల లావాదేవీలు జరిగాయన్నారు.






2

## ఢిల్లీ లిక్కర్ స్కాంతో పోల్చితే ఏపీ లిక్కర్ స్కాం 10 రెట్లు పెద్దది లోక్ సభలో సీఎం రమేశ్

- లోక్ సభలో జీరో అవర్
- ఏపీ లిక్కర్ స్కాం అంశాన్ని ప్రస్తావించిన ఎంపీ సీఎం రమేశ్
- 2019–24 మధ్య కాలంలో లిక్కర్ పాలసీ మార్చారని ఆరోపణ




## పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ..

- కాంగ్రెస్‌తో పొత్తుకు మమత ససేమిరా
- హర్యానాలో కాంగ్రెస్‌ను, ఢిల్లీలో ‘ఆప్’ను కాంగ్రెస్ ఓడించిందన్న మమతా బెనర్జీ
- వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ ఒంటరిగానే పోటీ చేస్తామన్న సీఎం
- వరుసగా నాలుగోసారి కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా

## గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం..

- 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశం లేదు
- గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామంటూ చంద్రబాబు ట్వీట్
- గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కు ఉండాలని తెచ్చిన 1/70 చట్టాన్ని మార్చబోమని వెల్లడి
- తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని గిరిజనులకు సీఎం సూచన

వివరాలు 2లో..

## అలా చేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు...

అధికారులకు సీఎం చంద్రబాబు కీలక సూచన!

ప్రజల బాధలు, సమస్యలను అధికారులు ఓపికతో వినాలన్న చంద్రబాబు

కొందరు అధికారుల దురుసు ప్రవర్తన కారణంగా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందన్న సీఎం

## చంద్రయాన్-3 ల్యాండ్ అయిన ‘శివశక్తి’ పాయింట్ వయసు 370 కోట్ల సంవత్సరాలు!




2023, ఆగస్టు 23న చంద్రుడి దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్

తాజాగా ఈ ప్రదేశం భౌగోళిక మ్యాప్‌ను రూపొందించిన ఇండియన్ ఫిజికల్ రీసెర్చ్ ల్యాబొరేటరీ

## మధ్యప్రదేశ్ లో రోడ్డు ప్రమాదం..
# ఏడుగురు హైదరాబాదీల దుర్మరణం

హైదరాబాద్ : హైదరాబాద్ లోని నాచారంలో విషాదం నెలకొంది. నాచారం నుంచి మినీ బస్సులో కుంభమేళాకు వెళ్లిన 12 మంది యాత్రికులు తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురయ్యారు. మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ సమీపంలో వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సు ఓ లారీని ఢీ కొట్టింది. దీంతో బస్సులోని 12 మందిలో ఏడుగురు అక్కడికక్కడే చనిపోయారు. మిగతా వారు బస్సులోనే చిక్కుకున్నారు. మంగళవారం ఉదయం 8:30 గంటల ప్రాంతంలో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. బస్సులో చిక్కుకున్న వారిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించినట్లు స్థానిక అధికారులు తెలిపారు. జబల్పూర్లోని సిహోరా సమీపంలో సిమెంట్ లోడ్తో ఓ లారీ రాంగ్ రూట్ లో హైవేపైకి వచ్చింది. దీంతో వేగంగా వస్తున్న యాత్రికుల మినీ బస్సు సిమెంట్ లారీని ఢీ కొట్టిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. స్థానికుల సమాచారంతో ప్రమాద స్థలికి చేరుకున్న జబల్ పూర్ పోలీసులు.. క్షతగాత్రులను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. కాగా, ప్రమాదానికి గురైన మినీ బస్సు (ఏపీ 29 డబ్ల్యూ1525) ఏపీలో రిజిస్ట్రేషన్ కావడంతో ప్రయాణికులు ఆంధ్రప్రదేశ్ వాసులని తొలుత భావించారు. అయితే, ప్రమాద స్థలంలో దొరికిన ఆధారాలను పరిశీలించగా.. చనిపోయిన వారంతా హైదరాబాద్ లోని నాచారం వాసులని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

## మధ్యప్రదేశ్ రోడ్డు ప్రమాదంలో
## హైదరాబాద్ వాసుల మృతి... రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

హైదరాబాద్: మధ్యప్రదేశ్లోని జబల్పూర్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది హైదరాబాద్ వాసులు మృతి చెందడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వెంటనే అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

జబల్పూర్ కలెక్టర్కు బండి సంజయ్ ఫోన్

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ జబల్పూర్ కలెక్టర్కు ఫోన్ చేశారు. మృతులంతా హైదరాబాద్లోని నాచారంకు చెందిన వారని తెలియడంతో ఆయన జబల్పూర్ కలెక్టర్, ఎస్పీలకు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రమాదం జరిగిన తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు అన్ని విధాలుగా సహాయం చేయాలని కోరారు. మృతదేహాలకు వెంటనే పంచనామా చేసి, త్వరగా స్వస్థలాలకు త్వరగా పంపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎనిమిదికి చేరిన మృతుల సంఖ్య

మధ్యప్రదేశ్లోని జబల్పూర్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్కు చెందిన ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. వీరు ఉత్తర ప్రదేశ్లోని ప్రయాగ్రాజ్ కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. వారు ప్రయాణిస్తున్న మినీ బస్సును ఒక లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మృతులంతా హైదరాబాద్లోని నాచారం ప్రాంతానికి చెందిన వారిని అధికారులు తెలిపారు. జబల్పూర్లోని సిహోరా సమీపంలో మంగళవారం ఉదయం ఎనిమిదిన్నర గంటల ప్రాంతంలో సిమెంట్ లోడుతో వెళుతున్న లారీ జాతీయ రహదారిపై రాంగ్ రూట్లో రావడంతో ఈ విషాదం చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో మినీ బస్సులో 14 మంది ఉన్నారు. బస్సులో ఉన్న మిగతా వారిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సిహోరా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన మినీ బస్సు రిజిస్ట్రేషన్ 'ఏపీ' అని ఉండటంతో తొలుత వీరు ఆంధ్రప్రదేశ్కు చెందిన వారని భావించారు. అయితే, మృతదేహాల వద్ద లభ్యమైన ఆధారాల ద్వారా మృతులను తెలంగాణలోని నాచారం వాసులుగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.

## మమ్మల్ని కవ్విస్తే ఫలితం తీవ్రంగా ఉంటుంది..
### అమెరికాకు కిమ్ వార్నింగ్

ఉత్తర కొరియా: ఉత్తర కొరియా భద్రతకు ముప్పు వాటిల్లే చర్యలను తాము ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని, తీవ్రంగా ప్రతిస్పందిస్తామని ఆ దేశ అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ తేల్చిచెప్పారు. అమెరికా తీరుపై తీవ్రంగా మండిపడుతూ.. తమను కవ్విస్తే ఊహించని పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. తమ భూభాగానికి సమీపంలో యుద్ధ విన్యాసాలు జరపడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొరియా ద్వీపకల్పంలో సైనిక ఘర్షణకు దారితీసేలా ప్రవర్తిస్తున్నారంటూ అమెరికా, దక్షిణ కొరియాలపై ఆరోపణలు గుప్పించారు. ఇటీవల ఆ రెండు దేశాలు సంయుక్తంగా నిర్వహించిన యుద్ధ విన్యాసాలను కిమ్ తప్పుబట్టారు. తాజాగా దక్షిణ కొరియాలోని బుసాన్ నౌకాశ్రయంలో అమెరికా సబ్ మెరైన్ నిలపడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అమెరికా తన బలాన్ని గుడ్డిగా నమ్ముకుంటోందని, ఉత్తర కొరియా ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని రక్షణ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. అమెరికా ఉన్మాదానికి తాజా పరిస్థితి అద్దం పడుతోందని, ఈ కవ్వింపు చర్యలతో తాము ఆందోళన చెందుతున్నామని ఉత్తర కొరియా రక్షణ శాఖ పేర్కొంది. అమెరికా తీరు వల్ల సైనిక ఘర్షణ తప్పకపోవచ్చుని, కవ్వింపు చర్యలకు ప్రతిస్పందించేందుకు తమకున్న హక్కులను వాడుకుంటామని తెలిపింది. ఉత్తర కొరియా చేసిన ఈ హెచ్చరికలపై ఇటు దక్షిణ కొరియా కానీ అటు అమెరికా కానీ ఇప్పటి వరకు స్పందించలేదు. బుసాన్ పోర్టులో అమెరికా అణ్వాయుధ జలాంతర్గామిని నిలిపిన విషయం నిజమేనని దక్షిణ కొరియా అంగీకరించింది. సిబ్బందికి నిత్యావసరాలను అందించేందుకే యూఎస్ఎస్ అలెగ్జాండ్రియా జలాంతర్గామిని పోర్టులోకి అనుమతించినట్లు వివరించింది. సమాచార మార్పిడి కోసమే సబ్ మెరైన్ బుసాన్ పోర్టుకు వచ్చిందన్న ఉత్తర కొరియా ఆరోపణలను తోసిపుచ్చింది. కాగా, అమెరికా నేవీలో యూఎస్ఎస్ అలెగ్జాండ్రియా కీలకమైనదని ఆ దేశ రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి.

## హమాస్ కు మరోసారి సీరియస్ వార్నింగ్ ఇచ్చిన ట్రంప్

అమెరికా: గాజా స్ట్రిప్ లోని హమాస్ మిలిటెంట్లకు అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ మరోసారి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. బందీలను వెంటనే విడుదల చేయాలని, లేదంటే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఇందుకోసం శనివారం వరకు డెడ్ లైన్ విధించారు. ఆలోగా బందీలందరినీ విడిచిపెట్టకుంటే నరకం చూపిస్తానంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు ఓవెల్ ఆఫీసులో మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ ఈ హెచ్చరికలు జారీ చేశారు. రెండేళ్లుగా జరుగుతున్న హమాస్– ఇజ్రాయెల్ యుద్ధానికి ఇటీవల తాత్కాలికంగా విరామం పలికిన విషయం తెలిసిందే. కాల్పుల విరమణ ఒప్పందం మేరకు గాజాలో తాత్కాలికంగా శాంతి నెలకొంది. ఇజ్రాయెల్ ప్రతీకార దాడుల నేపథ్యంలో ఇల్లూవాకిలీ వదిలిపెట్టి వెళ్లిన పాలస్తీనియన్లు తిరిగి గాజాకు చేరుకుంటున్నారు. నిత్యావసర సరుకులతో వాహనాలు గాజా స్ట్రిప్ లోకి ప్రవేశిస్తున్నాయి. పరిస్థితి కుదుటపడుతుందనే సమయంలో హమాస్ మిలిటెంట్లు సంచలన ఆరోపణలు చేశారు. ఇజ్రాయెల్ కాల్పుల విమరణ ఒప్పందానికి తూట్లు పొడుస్తోందని, తమపై దాడులు చేస్తోందని ఆరోపించారు. ఇలాగైతే బందీల విడుదల మరింత ఆలస్యం అవుతుందని అల్టిమేటం జారీ చేశారు. హమాస్ బెదిరింపులపై అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ తాజాగా స్పందించారు. తన ఆఫీసులో మీడియాతో మాట్లాడుతూ హమాస్ మిలిటెంట్లకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. బందీల విడుదల ఇప్పటికే ఆలస్యమైందని, శనివారంలోగా అందరినీ విడిచిపెట్టకపోతే హమాస్ మిలిటెంట్లకు నరకం చూపిస్తానని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. డెడ్ లైన్ దాటితే కాల్పుల విరమణ ఒప్పందం రద్దుకు పిలుపునిస్తానని, ఈ విషయంపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో మాట్లాడతానని ట్రంప్ చెప్పారు.

## పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ..

పశ్చిమ బెంగాల్ : పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి, ముఖ్యమంత్రి మమత బెనర్జీ స్పష్టం చేసినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ సహా ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని ఆమె తేల్చి చెప్పారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో పార్టీ ఎమ్మెల్యేలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మమత మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి కాంగ్రెస్ సాయం చేయలేదని, హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్కు 'ఆప్' సాయం చేయలేదని మమత తెలిపారు. కాబట్టి రెండు చోట్ల బీజేపీ విజయం సాధించినట్టు మమత చెప్పారు. అందరూ కలిసికట్టుగా ఉండాలని, కానీ, బెంగాల్లో కాంగ్రెస్ చేసింది శూన్యమని పేర్కొన్నారు. కాబట్టి వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని, అదే సరిపోతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం సీట్లలో మూడింట రెండొంతులు గెలిచి వరుసగా నాలుగోసారి కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని మమత ధీమా వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. భావసారూప్యత ఉన్న పార్టీలు ప్రతిపక్ష పార్టీల ఓట్లు చీలిపోకుండా చూసుకోవాలని పార్టీ ఎమ్మెల్యేలకు మమత ఉద్బోధించారు. లేదంటే బీజేపీని జాతీయ స్థాయిలో కట్టడి చేయడం ఇండియా కూటమికి కష్టమవుతుందని పేర్కొన్నారు. ఓటరు లిస్టులో విదేశీయుల పేర్లు చేర్చేందుకు బీజేపీ ప్రయత్నించే అవకాశం ఉందని, ఎమ్మెల్యేలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## వణికిస్తున్న బర్డ్ఫ్లూ..
## చికెన్ షాపుల మూసివేతకు ఆదేశాలు


పశ్చిమగోదావరి : గోదావరి జిల్లాలను బర్డ్ఫ్లూ వణికిస్తోంది. కోవిడ్ పరిస్థితుల్ని బర్డ్ ఫ్లూ రెడ్ జోన్ ప్రాంతం తలపిస్తోంది. బర్డ్ ఫ్లూ సోకిన పౌల్ట్రీ ఫామ్ కిలోమీటర్ దూరం వరకు అధికారులు ఆంక్షలు విధిస్తున్నారు. తణుకు మండలం వేల్పూరు కృష్ణానందం పౌల్ట్రీ నుండి నమూనాలను పరీక్షించగా ఏవియన్ ఇన్ఫ్లుఎంజాగా నిర్ధారణైంది. దీంతో కాళ్ల మండలం పెద్ద అమీరం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ శాఖల అధికారులతో అత్యవసర సమావేశమయ్యారు. అనంతరం, వేల్పూరులోని కృష్ణానందం పౌల్ట్రీ ఫామ్ నుండి కిలోమీటర్ ప్రాంతాన్ని ఇన్ఫెక్షన్ జోన్గా విధించారు. ఇన్ఫెక్షన్ జోన్లోని కోళ్ల ఫారాలను మూడు నెలల పాటు మూసివేతకు ఆదేశాలు జారీ చేశారు. ఇన్ఫెక్షన్ జోన్ నుండి 1–10 కి.మీ. ప్రాంతాన్ని సర్వేలెన్స్ జోన్గా (అలర్ట్ జోన్) గుర్తించారు. అదే సమయంలో వ్యాధి సోకిన, హెచ్చరిక జోన్ (0–10 కి.మీ) లోపల, వెలుపల కోళ్లు, గుడ్ల రవాణా నిషేధం విధించారు. చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ఆ పరిధిలో అన్ని చికెన్,ఎగ్స్ దుకాణాలు మూసివేతకు ఆదేశాలు జారీ చేశారు. చనిపోయిన కోళ్ల తొలగింపు కార్యకలాపాలలో పాల్గొనేందుకు 20 రాపిడ్ రెస్పాన్స్ టీమ్లను ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశాలు జారీ చేశారు.

### చికెన్ తినకండి

మరోవైపు, బర్డ్ఫ్లూ వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. గద్వాల జిల్లా పుల్లూరు టోల్ ప్లాజా వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసింది. కోళ్లు, బాతులతో వస్తున్న లారీలను వెనక్కి పంపుతోంది.

# ఈ వేగం సరిపోదు... ఇంకా స్పీడ్ పెంచాలి..

మొదటి పేజీ తరువాయి



త్వరలో వాట్సాప్ గవర్నెన్స్లోకి టీటీడీ, రైల్వే సేవలు అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. యూజర్ ఫ్రెండ్లీగా వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ఉండాలన్నారు. కార్యాలయాలకు ప్రజలు రావాల్సిన అవసరం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని శాఖలు సర్వర్ స్పీడ్ పెంచుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఫైళ్లను వేగంగా క్లియర్ చేయాలని కొన్ని శాఖల అధికారులను ఆదేశించారు సీఎం చంద్రబాబు. శివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా శ్రీశైలం సహా అన్ని ప్రముఖ దేవాలయాల్లో ఏర్పాట్లు చేయాలని ఏపీ సీఎం ఆదేశించారు.

### గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం..

అమరావతి: గిరిజన హక్కుల పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశం తమకు లేదని సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని ఆయన పేర్కొన్నారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందిస్తున్నామని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేశారు. అరకు కాఫీతో సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో నెం.3ని తేవడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకు మాత్రమే దక్కేలా కృషి చేశామని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వు రద్దు అయిందని ఆయన అన్నారు. దాని పునరుద్ధరణకు తాము కృషి చేస్తామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కు ఉండాలన్న ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం తమ ప్రభుత్వానికి ఏమాత్రం లేదని సీఎం స్పష్టం చేశారు. అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, అనవసరమైన అపోహలతో ఆందోళన చెందవద్దని గిరిజనులను కోరారు. సమాజంలో అట్టడుగున ఉన్న గిరిజనుల అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు తన ట్వీట్లో రాసుకొచ్చారు.

### అలా చేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు...

ప్రజలు తమ వద్దకు వచ్చినప్పుడు వారి సమస్యలు, బాధలను ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ఓపికతో వినాలని, వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. కొంతమంది అధికారులు, సిబ్బంది ప్రజలతో దురుసుగా ప్రవర్తించే తీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందన్నారు. సచివాలయంలో ప్రజా వ్యవహారాలపై సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ హిమాంశు శుక్లా ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... పింఛన్ల పంపిణీ సమయంలో లబ్ధిదారులతో కొంతమంది అధికారులు దురుసుగా ప్రవర్తించడం, దబాయించడం లాంటివి చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఇలా చేయడం వల్ల మంచి చేసినా ప్రజల్లో చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మనందరం ప్రజలకు జవాబుదారీ అనే విషయాన్ని తప్పకుండా గుర్తు పెట్టుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. మన వద్దకు వచ్చే ప్రజల బాధలు, సమస్యలను ఓపికతో వినడం ప్రధానం అని పేర్కొన్నారు. అధికారుల పనితీరును అంచనా వేయడంలో వారి ప్రవర్తన చాలా కీలకమని, దీన్ని గుర్తుపెట్టుకుని అందరూ పని చేయాలని తెలిపారు. ఇక రాబోయే రోజుల్లో ప్రభుత్వం చేస్తున్న పనుల పట్ల ప్రజలు ఏ మేరకు సంతృప్తిగా ఉన్నారనే అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఒక వినూత్న పద్ధతిని తీసుకువస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. తద్వారా ఏ విభాగం ఏ విధంగా పని చేస్తుంది... అధికారులు పనితీరు ఏంటి... లోపాలు ఎక్కడ ఉన్నాయి... అనే విషయాలపై ఒక అంచనా వస్తుందన్నారు.

# 'ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్లలో కొన్ని లోపాలున్నాయి'

మొదటి పేజీ తరువాయి

ఎక్కువ జనాభా ఉన్న నేతకానీలను మాలలు ఉన్న సి గ్రూప్ లో వేయడంతో వారికి అన్యాయం జరిగే ప్రమాదం ఉంది. రాష్ట్రంలో ఎక్కువ జనాభా ఉన్న మాదిగలే మాలలతోని తట్టుకోలేక పోయారు. ఎక్కువ జనాభా ఉన్న బేడ బుడగ జంగాలను అత్యధికంగా వెనుకబడిన 'ఏ' గ్రూపులో వేశారు. అధిక జనాభా ఉన్న మాదిగలకు గ్రూప్ %బీ% లో 9 శాతం రిజర్వేషన్ల ఇచ్చారు. దాన్ని 11 శాతానికి పెంచాలని సీఎంను కోరాం. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన మాలలకు జనాభా నిష్పత్తి కంటే ఎక్కువ శాతం రిజర్వేషన్ కేటాయించారు.గతంలో బి అండ్ సి గ్రూప్ లో ఉన్న మన్నే కొలుపులవాండ్లు పంబాడ, పంబాల, పంపండ కులాలను గ్రూప్ సి లో ఉంచాలి.ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీకి విజ్ఞప్తులు చెప్పాం. ఎస్సీ వర్గీకరణలో అన్ని కులాలకు న్యాయం జరగాలన్నదే మా లక్ష్యం.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కూడా కలుస్తాం' అని మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు.

### రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్కు అండగా నిలిచారు, సోదరుడిగా నేనూ అండగా నిలుస్తా!

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ సందర్భాల్లో ఎమ్మార్పీఎస్కు అండగా నిలిచారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ముఖ్యమంత్రికి ఒక సోదరుడిగా తానూ అండగా ఉంటానన్నారు. రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మేలు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి భాగస్వామ్యమయ్యారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేశారన్నారు. మంగళవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కె. కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, సంపత్ కుమార్, మాదిగ ఉపకులాల ప్రతినిధులు పాల్గొన్నారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదిక సిఫార్సులపై, ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్ల అంశంపై చర్చించారు. అనంతరం మంద కృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా తమ పోరాటం కొనసాగుతోందన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మాదిగలకు న్యాయం చేసేలా జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికను ఆలస్యం చేయకుండా ఆమోదించారని ఆయన అన్నారు. రిజర్వేషన్ శాతం విషయంలో మాత్రం కొన్ని లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. కులాల చేర్పులు, మార్పుల్లో లోటుపాట్లపై వినతిపత్రం అందించినట్లు మంద కృష్ణ మాదిగ తెలిపారు. తాము మొదటి నుండి ఏబీసీడీ వర్గీకరణ కోసమే పోరాటం చేస్తున్నామని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణను 4 గ్రూపులుగా చేయాలని కోరినట్లు చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో బీ గ్రూపులో ఉన్న వర్గాన్ని మొదటి గ్రూపులో చేర్చారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణలోని లోటుపాట్లను ముఖ్యమంత్రి సరిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.



# సర్వే అంటున్న కేటీఆర్..
# చెల్లి కవితను చూసి నేర్చుకోవాలి

మొదటి పేజీ తరువాయి

సర్వే, ప్రొఫార్మాలో ఎక్కడ తప్పులు జరిగాయో కేటీఆర్ చెప్పాలి. ఎమ్మెల్యేలలో అసంతృప్తి అనేది నాకు తెలీదు..నేను ఎవరిని ఎంకరేజ్ చేయడంలేదు. దేవాదాయ శాఖలో ఉద్యోగుల కొరత ఉంది.అడ్మినిస్ట్రేషన్కు ఇబ్బంది అవుతుంది. రెవెన్యూ నుంచి ఉద్యోగులను తీసుకోవడం ఇప్పుడు కొత్తేమీ కాదు. లీగల్ లిటికేషన్స్లో లేని వాటిని మొదటి దశలో సర్వే చేయాలని అదేశించాం. రాష్ట్రంలో ఎక్కడెక్కడ కుంభాభిషేకాలు చేయాలో లిస్ట్ సిద్ధం చేయాలని ఆదేశాలు ఇచ్చాం. కాళేశ్వరంలో కుంభాభిషేకం చేయక 42 ఏళ్లు అవుతుంది. ఫారెస్ట్లలో సర్వేయర్ల ప్రొటెక్షన్పై ఎలాంటి ఫిర్యాదులు లేవు. గత పదేళ్ళలో దేవాదాయ శాఖ భూములు కబ్జా అయ్యాయి. గత ప్రభుత్వంలో నాయకులే ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. ఈటెల రాజేందర్పై త్వరలోనే విచారణ జరుగుతుంది. బీసీ రిజర్వేషన్ల సర్వేతో మాకు పేరు వస్తుందనే విమర్శలు. బీసీ రిజర్వేషన్ల వ్యాల్యూ ఇప్పుడే అర్థం కాదు. ఉద్యోగాలు,ఇతర అంశాల్లో బీసీలకు న్యాయం జరుగుతుంది' అని హామీ ఇచ్చారు.

# పంజాబ్ సీఎంను మార్చేయబోతున్నారా?

మొదటి పేజీ తరువాయి

అరవింద కేజ్రీవాల్ అసంతృప్తిగా ఉన్నారని, హామీల అమలులో మాన్ ఘోరంగా విఫలమయ్యారని, త్వరలో ఆయన్ని తప్పించి సమర్థుడిని ఎంపిక చేయబోతున్నారన్నది ఆ ప్రచార సారాంశం. దీనిపై పంజాబ్ సీఎం మాన్ స్పందించారు. ఢిల్లీలో పంజాబ్ ఆప్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, ఇతర ముఖ్యనేతలు హాజరయ్యారు. ఆ మీటింగ్ తర్వాత.. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యే(నూతన) మజిందర్ సింగ్ సిర్సా చేసిన కామెంట్ల గురించి మాన్కు మీడియా నుంచి ప్రశ్నెదురైంది. దానికి ఆయన గట్టిగా నవ్వారు. వాళ్లను అలా మాట్లాడనివ్వండి అని మీడియాతో చెప్పారు. పంజాబ్ ఆప్లో ఎలాంటి మార్పు ఉండబోదు. ఢిల్లీ ఫలితాల తర్వాత పంజాబ్ యూనిట్ మా పార్టీ కన్వీనర్ను కలవాలనుకుంది. అందుకే వచ్చాం. ఇవాళ్టి మీటింగ్లో అలాంటి అంశం కూడా ఏదీ చర్చకు రాలేదు. పంజాబ్లో మా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంది. ప్రత్యర్థులు ఎన్ని రకాల ప్రచారాలు చేసినా.. మాకొచ్చిన నష్టమేమీ లేదు అని అన్నారాయన. అదే సమయంలో.. తనతో ఇరవై మంది పంజాబ్ ఆప్ ఎమ్మెల్యేలు టచ్లో ఉన్నారంటూ కాంగ్రెస్ నేత ప్రతాప్ సింగ్ బజ్వా చేసిన వ్యాఖ్యలపైనా మాన్ స్పందించారు. "ఆయన గత మూడేళ్లుగా ఆ మాటే చెబుతూ వస్తున్నారు. ఆ లెక్కలో ఎలాంటి మార్పు రావడం లేదు. ఒకసారి మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో.. ఆ పార్టీ ఎన్ని సీట్లు నెగ్గిందో ఆయన్ని లెక్కించుకోమనండి" అంటూ ఎద్దేశా చేశారాయన. అలాగే.. ఎన్నికల హామీలను పంజాబ్ ఆప్ ప్రభుత్వం విస్మరిస్తోందన్న విమర్శలపైనా మాన్ స్పందించారు. ఎట్టి పరిస్థితుల్లో హామీలను అమలు చేసి తీరతామని ఉద్ఘాటించారాయన. ఇదిలా ఉంటే.. 117 మంది సభ్యులున్న పంజాబ్ అసెంబ్లీలో 93 మంది ఆప్ సభ్యులు ఉండగా, 16 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాంతో పోల్చితే ఏపీ లిక్కర్ స్కాం 10 రెట్లు పెద్దది లోక్ సభలో సీఎం రమేశ్



ఢిల్లీ: బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ ఇవాళ లోక్ సభ జీరో అవర్ లో కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో భారీ లిక్కర్ స్కాం జరిగిందని అన్నారు. రూ.2,500 కోట్ల ఢిల్లీ లిక్కర్ స్కాంతో పోల్చితే ఏపీ లిక్కర్ స్కాం 10 రెట్లు పెద్దది అని వెల్లడించారు. 2019–2024 మధ్య కాలంలో మద్యం విధానాన్ని మార్చారని ఆరోపించారు. ప్రైవేటు దుకాణాలను మద్యం అమ్మకాల బాధ్యతల నుంచి తప్పించి, ఆ బాధ్యతను ప్రభుత్వ దుకాణాలకు అప్పగించారని సీఎం రమేశ్ వివరించారు. ఐదేళ్లలో రూ. లక్ష కోట్లకు పైగా అమ్మకాలు జరిగాయని తెలిపారు. మొత్తం లావాదేవీలు పూర్తిగా నగదు రూపంలోనే జరిగాయని, ఒక్కటి కూడా డిజిటల్ ట్రాన్సాక్షన్ జరపలేదని అన్నారు. ఉద్యోగులను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించుకున్నారని తెలిపారు.

## చంద్రయాన్-3 ల్యాండ్ అయిన 'శివశక్తి' పాయింట్ వయసు 370 కోట్ల సంవత్సరాలు!

ఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చేపట్టిన చంద్రయాన్–3 మిషన్లో భాగంగా 2023, ఆగస్టు 23న చంద్రుడి దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా ల్యాండ్ అయింది. దీంతో చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. అలాగే, చంద్రుడి దక్షిణ ధ్రువాన్ని చేరుకున్న తొలి దేశంగానూ రికార్డులకెక్కింది. విక్రమ్ ల్యాండర్ దిగిన ప్రదేశానికి 'శివశక్తి' అని భారత్ నామకరణం చేసింది. ఈ నేపథ్యంలో ఈ శివశక్తి ప్రాంతానికి సంబంధించి ఆశ్చర్యకరమైన విషయాలు వెల్లడయ్యాయి. భూమిపై జీవం ఆవిర్భవించడానికి ముందే ఈ ప్రాంతం ఆవిర్భవించిందని ఇస్రో శాస్త్రవేత్తలు గుర్తించారు. చంద్రుడి దక్షిణ ధ్రువానికి దగ్గరగా ఉన్న ఈ ప్రాంతానికి సంబంధించిన తొలి భౌగోళిక పటాన్ని 'ఇండియన్ ఫిజికల్ రీసెర్చ్ ల్యాబొరేటరీ' బృందం రూపొందించింది. ఈ పటాన్ని విశ్లేషించిన శాస్త్రవేత్తలు ఇది 370 కోట్ల సంవత్సరాల పూర్వం ఏర్పడి ఉంటుందని అంచనా వేశారు. భూమిపై తొలి జీవ రూపాలు కూడా అదే సమయంలో ఆవిర్భవించాయి. భౌగోళిక మ్యాపింగ్ అనేది ఓ ప్రాథమిక ప్రక్రియ అని ల్యాబొరేటరీ బృందం పేర్కొంది. ఈ అధ్యయనానికి సంబంధించిన వివరాలు 'సైన్స్ డైరెక్టర్' మ్యాగజైన్లో ప్రచురితమయ్యాయి.

## అవసరమైన విద్యుత్ అందించేందుకు
# ప్రభుత్వం సిద్ధంగా ఉంది



హైదరాబాద్: రానున్న వేసవిలో డిమాండ్ మేరకు విద్యుత్తును అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో %ంజూుఎశ్రీ% పరిధిలోని విద్యుత్ అధికారులతో వేసవిలో విద్యుత్ సరఫరా ప్రణాళిక పై సమీక్ష సమావేశం నిర్వహించారు. గత వేసవిలో వచ్చిన విద్యుత్ డిమాండ్, రానున్న వేసవిలో ఏ మేరకు విద్యుత్తు డిమాండ్ ఉంటుంది.. అందుకు తగిన విధంగా అధికారులు చేసుకున్న ప్రణాళికల వివరాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు. క్షేత్రస్థాయిలో అవసరాల మేరకు అధికారులు కోరిన అన్ని వసతులు కల్పించిన నేపథ్యంలో రానున్న వేసవిలో క్షణం కూడా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా అనేది సున్నితమైన అంశం, నిత్యవసరం కూడా ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని నిరంతరం అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అన్నారు. వేసవి ప్రణాళికపై అన్ని స్థాయిల్లో అధికారులు వెనువెంటనే సమావేశం నిర్వహించుకుని క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ఏ రీతిలో సన్నద్ధంగా ఉన్నారు, వినియోగదారులకు సైతం అవగాహన కల్పించాలి అన్నారు. విద్యుత్ శాఖలో లైన్మెన్ మొదలు విద్యుత్ శాఖ మంత్రి వరకు ఒక కుటుంబంలో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ఏ సమస్య వచ్చినా వెంటనే పై అధికారికి ఫోన్ చేయాలని వారు స్పందించని పక్షంలో ఆపై అధికారికి అలా నాకు కూడా ఫోన్ చేయవచ్చని సిబ్బందికి డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. మీకు క్షేత్రస్థాయిలో కావలసిన వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం, ఏదైనా అడగవచ్చని అధికారులకు డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ నగరంలో ఎమర్జెన్సీ వాహనాల ద్వారా కొనసాగుతున్న విద్యుత్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు కోరిన అన్ని అనుమతులు ఇచ్చాం, మార్చి మొదటి తేదీ నాటికి సబ్ స్టేషన్ల నిర్మాణం ఇతర పనులు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. గత మూడు సంవత్సరాలుగా సబ్ స్టేషన్ లపై పెరుగుతున్న లోడ్ భారం వివరాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు.

బాగా పని చేసే వారికి ప్రోత్సాహకంగా అవార్డులు సైతం ఇచ్చే కార్యక్రమాన్ని విద్యుత్ శాఖలో ప్రారంభించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. మొన్నటి భారీ వరదల సమయంలో అర్ధరాత్రి కూడా విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు సిబ్బంది తీవ్రంగా శ్రమించారని అటువంటివారిని గుర్తించాలని డిప్యూటీ సీఎం అన్నారు. విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులపై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం కోరారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తి ఈ రంగంలో ప్రపంచంలో వస్తున్న మార్పులపై సిబ్బందికి అవగాహన అవసరమని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఏర్పాటుచేసిన దయల్ 1912 కు విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆదేశించారు. ఇలాంటి సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రతి వినియోగదారునికి తెలిసేలా వారి మొబైల్ నెంబర్ కు 1912 ఎస్ఎంఎస్ చేయాలని, కరెంటు బిల్లు పైన సైతం 1912 సేవల గురించి ప్రచురించాలని ఆదేశించారు. ఈ విభాగాన్ని పటిష్టం చేసేందుకు సిబ్బంది సంఖ్య పెంచడం, సాంకేతికంగా అదనపు హంగులు కల్పించేందుకు అవసరమైన నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్టోర్స్ లో అందుబాటులో ఉన్న సామాగ్రి, రాబోయే రోజుల్లో డిమాండ్కు తగిన విధంగా చేసుకుంటున్న ఏర్పాట్లపై వివిధ విభాగాల్లో ఉన్న సీఈలతో ప్రత్యేకంగా డిప్యూటీ సీఎం సమీక్ష చేశారు. గత ఏడాదికి వస్తున్న సమస్యల్లో తేడాలు, ఫిర్యాదులు తగ్గడానికి చేపట్టిన చర్యలను అధికారుల ద్వారా డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ, ఇంధన శాఖ ఓఎస్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి అండగా నిలిచిన నేతగాని సంఘం



మంగపేట, మండలం రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్ ) : సోమవారం మధ్యాహ్నం సమయంలో తిమ్మంపేట గ్రామంలో నేతకాని కాలనీలో గాందేర్ల సమ్మక్క గారి ఇల్లు ప్రమాదవశాత్తు పూర్తిగా కాలి పోవడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న నేతకాని కుల సంఘం నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు దుర్గం బిక్షపతి గారి ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని, వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగింది. వీరి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకొని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని నేతకాని కుల సంఘం నాయకుల తరఫున మేము అడుగుతున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డిగొండ కాంతారావు,జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి రాంబాబు,జిల్లా ఉపాధ్యక్షులు పూసల నరసింహారావు,యువజన విభాగం మండల అధ్యక్షులు రామటంకి సందీప్,జిల్లా సోషల్ మీడియా విభాగం బసారికరి నాగార్జున,మండల నాయకులు దుర్గం శివప్రసాద్,దుర్గం సతీష్,గోమాసు లక్ష్మీనారాయణ, గాంధార్ల సంతోష్ మరియు నేతకాని కులస్తులు పాల్గొనడం జరిగింది.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన శ్రీ లక్ష్మీ నరసింహ దత్త సేన సేవా ట్రస్ట్..



మంగపేట, మండలం రిపోర్టర్ - తులసి ( శుభోదయం న్యూస్ ): తిమ్మంపేట గ్రామంలో సోమవారం రోజున జరిగిన అగ్ని ప్రమాదానికి నిరుపేద రాలైన గాంధార్ల సమ్మక్క ఇల్లు పూర్తిగా దగ్ధం అయిపోయింది..ఈ విషయాన్ని తెలుసుకున్న శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ చైర్మన్ ఏడు నూతుల ఈశ్వర్ చంద్ శర్మ ఆ బాధ్యత కుటుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సాయం వారి ట్రస్టు సభ్యుల ద్వారా అందజేశారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ట్రస్ట్ గార్డెన్సీ జై భీమ్ రామ్మోహన్, ట్రస్ట్ మండల అధ్యక్షులు ఈశ్వర్ చంద్, ట్రస్టు సభ్యులు కోటి, మురళి, తిమ్మంపేట గ్రామస్తులు పూసల నర్సింగరావు, జాడి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ టీటీడీని దర్శించుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): బీర్కుర్ మండలం తిమ్మపూర్ లో గల ప్రముఖ దేవాలయం తెలంగాణ తిరుపతి దేవస్థానం లో గల కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్నా కామారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు, ప్రముఖ అడ్వకేట్ శ్రీ నీలం చిన్న రాజులు జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన మొట్ట మొదటి సారిగా బీర్కుర్ మండల నికి విచ్చేసిన సందర్భంగా వారికి శాలువతో సత్కరించినా బీర్కుర్ మండల బిజెపి అధ్యక్షులు నాగేళ్ల సాయి కిరణ్ మండల ప్రధాన కార్యదర్శి యోగేష్, బిజెపి సీనియర్ నాయకులు నక్క ప్రణమ్, పండారి పాల్గొన్నారు.

## మానవత్వంతో ఆదుకుంటున్న యువత



**బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): అనారోగ్య సమస్యతో బాధపడుతున్న బీర్కూర్ పట్టణానికి చెందిన జూకంటి మల్లేష్ కుమారుడు క్రాంత్ 11 ఏళ్ల అనే విద్యార్థి కండరాల క్షీణత వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నిజామాబాద్ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఇప్పటివరకు సుమారు 5 లక్షల రూపాయలు ఖర్చు ఐయాయి ప్రస్తుతం హైదరాబాద్ లోని నిలోఫర్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు డబ్బులు అవసరం ఉన్నందున నిరుపేదలు అయినా తల్లిదండ్రులు సహాయం కోసం ఎదురుచూస్తున్న సమయం లో ఇది చూసి డాక్టర్ సీతలే రమేష్ గారు సమస్య గురించి తన వాట్సాప్ స్టేటస్ లో పెట్టగానే ఒక్కరోజులో 28663 రూపాయలు విరాళాలు జమచేసి వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఇలా మానవత్వానికి మారుపేరు లాగా బీర్కూర్ మండల యువకులు మరియు స్నేహితులు స్పందించి కేవలం ఒక్కరోజులోనే ఇంతడబ్బు జమచేసి వారికి అందించడం జరిగింది. అటు రాజకీయనాయకులు కూడా డబ్బులు సమకూర్చుతునట్టు సమాచారం స్పందించి ఆర్థిక సహాయం చేసిన ప్రతిఒక్కరికీ రుణపడి ఉంటామని కుటుంబసభ్యులు తెలిపారు.**

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు....

### గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న

### మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



ఎల్లారెడ్డి, శుభోదయం న్యూస్ : ఎల్లారెడ్డి మండలం లోని తిమ్మారెడ్డి తండలో ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తిమ్మారెడ్డి తండ ప్రజలతో తండ సమస్యల గూర్చి చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా తిమ్మారెడ్డి తండా వాసులు మాట్లాడుతూ తండాలో ప్రధాన సమస్య అయినటువంటి డ్రైనేజీ సమస్య మరియు సెంట్రల్ లైటింగ్, జిపి బిల్డింగ్ , సిసి రోడ్డు వంటి సమస్యలున్నాయని తెలియజేయడమైనది..విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఎల్లారెడ్డి శాసనసభ్యులు గౌరవ ఎమ్మెల్యే మదన్మోహన్ గారి దృష్టికి తీసుకెళ్లి తండా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది...వీరితో పాటు తిమ్మారెడ్డి తండా మాజీ సర్పంచ్ సంతోష్ నాయక్, తండా నాయకుడు రాములు నాయక్, మాజీ జడ్పీటీసీ సామేల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ బోండ్ల సాయిలు, వెల్లుట్ల సంతోష్ కుమార్, మన్య నాయక్, శంకర్ నాయక్, లాల్య నాయక్, గంగారాం, కిషన్, తుకారం, రవి నాయక్, చందర్, పీర్యా నాయక్, చత్య నాయక్, రవి, చందర్, రవి నాయక్, అంబ్రియా నాయక్, మోహన్ నాయక్ మరియు షేర్య నాయక్ తదితరులు ఉన్నారు.

## మహా కుంభమేళాకు బయలుదేరిన బీర్కూర్ గ్రామస్తులు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రం నుండి సుమారు 20 మంది యువకులు ఉత్తరప్రదేశ్ లోని మహాకుంభమేలకు బయల్దేరారు. ఈ మహా కుంభమేళా 144 సంవత్సరాలకు ఒకసారి వస్తుండటంతో దేశవ్యాప్తంగా కోట్లాదిగా హిందువులు ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్రాజ్ గంగా, యమున ,సరస్వతి , త్రివేణి సంగమంలో స్నానం ఆచరించడానికి వస్తున్నారు.ప్రయాగ్రాగ్ ముగిసిన అనంతరం భక్తులు వారణాసి అయోధ్య నీ కూడా దర్శించుకుంటుండడంతో ఉత్తరప్రదేశ్ వ్యాప్తంగా భారీ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతున్న భక్తులు దర్శించుకుంటున్నారు. ఈ నెల 26 వరకు ఈ మహా కుంభమేళ కొనసాగుతుంది.

## రోడ్డు పనులు వేగవంతం చేయాలని మంత్రి కోమటిరెడ్డికి వినతి పత్రం అందజేసిన నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, శుభోదయం న్యూస్ : మల్లంపేట ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నుండి బాచుపల్లి వరకు వెళ్లే రోడ్డు ను హెచ్ఎండిఏ వాటర్ వర్క్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సమన్వయం లోపంతో నిధులు లేక రోడ్డు ను పూర్తిచేయనం దున స్థానిక ప్రజలు ఇబ్బందులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఈరోజు రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.. రోడ్డు సమస్య ఉందని మంత్రికి విన్నవించగా వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## పదవిలో లేకున్నా నిరంతరం ప్రజా సేవ చేస్తా మాజీ కార్పొరేటర్ దొంతూరి హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి, ఫిబ్రవరి 11 శుభోదయం న్యూస్ రిపోర్టర్ బైరెడ్డి సందీప్ రెడ్డి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ గా దొంతిరి హరిశంకర్ రెడ్డి గారి 5 సంవత్సరాల పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా వెస్ట్ క్రాంతి కాలనీ కల్చరల్ అశోషియేషన్ అధ్యక్షులు భక్తిశ్వర్ ,కార్యదర్శి కళ్యాణ్ కుమార్, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఆత్మీయ గౌరవ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి దొంతిరి హరిశంకర్ రెడ్డి గారిని, జక్క వెంకట్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెస్ట్ క్రాంతి కాలనీ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు భక్తిశ్వర్ మాట్లాడుతూ






మాజీ కార్పొరేటర్ దొంతూరి హరి శంకర్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం,డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం ప్రజలందరికి అందుబాటు లో వుంటూ, డివిజన్ అభివృద్ధి కి కృషి చేసి, ఆత్మీయ సేవకుడు 25వ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలు చేయాలని పలువురు ఆకాంక్షించారు.అనంతరం మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి గారు మాట్లాడుతూ 25వ డివిజన్ లోని కాలనీ ల ప్రజలకు సేవ చేసే అదృష్టం, నిరంతరం కాలనీ ప్రజలు అందుబాటులో ఉంటానని, భవిష్యత్తులో మీ వెంటే ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమం డివిజన్లోని సాయి హిల్స్,శ్రీ సాయి నగర్, విహారిక, క్రాంతి కాలనీ ల అధ్యక్షాకార్యదర్శులు, కాలనీ ల వాసులు, పెద్దలు,మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ మేయర్ శ్రీమతి శ్రీ కోలన్ నీలా గోపాల్ రెడ్డి




కత్బుల్లాపూర్, శుభోదయం న్యూస్ : ఈరోజు మాజీ మేయర్ శ్రీమతి శ్రీ కోలన్ నీలా గోపాల్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,యువ నాయకులు సతీష్.

## నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాపీ హంప్టీస్ కిడ్స్ ప్లే జోన్



కుత్బుల్లాపూర్, శుభోదయం న్యూస్ : ఈరోజు మాజీ మేయర్ శ్రీమతి శ్రీ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాపీ హంప్టీస్ కిడ్స్ ప్లే జోన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కాగలరని ఆహ్వానించిన నిర్వాహకులు.

## ఆర్థికంగా వెనుకబడ్డ విద్యార్థినికి అండగా నిలబడ్డ సింహ వాహిని ఫౌండేషన్




పటాన్చెరు, (శుభోదయం న్యూస్ ): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పటాన్చెరు నియోజకవర్గం లో ఉత్తీర్ణులైన విద్యార్థిని ఆర్థిక ఇబ్బందుల వల్ల స్కూల్ ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉన్న విషయం, పట్టణం లోని యండీఆర్ ఫౌండేషన్ మధు ద్వారా తెలుసుకొని, విద్యార్థి తండ్రికి 12వేల రూపాయల నగదు ఆర్థిక సాయం అందజేసిన సింహవాహిని ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీ రెడ్డి మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఆర్థిక ఇబ్బందులలో ఉన్న యోగ్యత గల విద్యార్థులకు ఎల్లవేళలా అండగా నిలుస్తాం అంటూ ఫౌండేషన్ ప్రెసిడెంట్ వంశీ రెడ్డి తెలిపారు.

## పరిశ్రమలో పని చేస్తూ మృతి చెందిన వ్యక్తికి నష్టపరిహారం అందజేత చెక్కులు అందించిన కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డి



జిన్నారం, (శుభోదయం న్యూస్): పటాన్చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పరిశ్రమలో ఏళ్ల తరబడి పని చేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తి కుటుంబానికి బొల్లారంలోని పలువురు నాయకులు యాజమాన్యంతో చర్చలు జరిపి నష్టపరిహారం అందించారు. గతనెలలో బొల్లారంలోని శ్రీ విలాస్ పరిశ్రమలో సుమారు ఇరవై ఏళ్ల నుండి పని చేస్తున్న హరినాథ్ రెడ్డి (54) ఆకస్మికంగా మరణించారు. ఆయన అపస్మారక స్థితిలోకి వెళ్ళగా ఆయనను నగరంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు. కాగా చికిత్స పొందుతూ ఆయన మరణించారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలని బొల్లారం నాయకులను ఆశ్రయించారు. బొల్లారం మున్సిపల్ బిజెపి టౌన్ ప్రెసిడెంట్ కెజిఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డిలు పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు జరిపారు. పరిశ్రమ యాజమాన్యం వైద్య ఖర్చులతో సహా మొత్తం ఇరవై రెండు లక్షల రూపాయలు చెల్లించేందుకు అంగీకరించింది. సోమవారం సాయంత్రం పరిశ్రమ యాజమాన్యంతో కలిసి కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డిలు మృతుని కుటుంబానికి చెక్కులను అందజేశారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డి లకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళా టీచర్ మృతి



మోత్కూర్, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి అడ్డగూడూర్ మండల పరిధిలోని గల చౌళ్ల రామారం గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మంగళవారం బొడ్డుగూడెం టోల్ గేట్ వద్ద లారీ ఢీకొట్టడంతో మహిళా టీచర్ మృతి చెందింది. జబీనా అనే మహిళ మోత్కూర్ మండలంలోని దాచారం ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ గా సేవలందిస్తున్నారు. స్కూటీపై టీచర్ వెళుతుండగా లారీ ఢీకొట్టి అనంతరం ఆమె తల పైనుంచి పోవడంతో నుజ్జు నుజ్జుగా మారింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దాచారం స్కూల్లో పిల్లలందరికీ స్పోర్ట్స్ డ్రెస్ ఇప్పించడంతో పాటు టైలు బ్యాడ్జీలు ఇప్పించింది. జబీనా మేడమ్ పిల్లలను ఎంతో మంచిగా చూసుకునేవారని దాచారం గ్రామస్థులు స్మరించుకుంటున్నారు. బడి పిల్లలకు మంచిగా విద్యాబుద్దులు నేర్పించారని గామస్థులు నెమరువేసుకుంటున్నారు. ఆమె మృతిపట్ల దాచారం గ్రామస్థులు సంతాపం తెలపడంతో ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. రోడ్డు నిర్మాణ పనులలో జాప్యం జరుగుతుండడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

# పురోగతిలో ఉన్న అన్ని అభివృద్ధి పనులు గడువులోపు పూర్తి చేయాలి

## పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ నగరపాలక కమిషనర్ జె. అరుణ శ్రీ



రామగుండం మండలం రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్)ఒప్పందంలో పేర్కొన్న గడువులోపు పురోగతిలో ఉన్న అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళ వారం సాయంత్రం ఇంజనీరింగ్ అధికారులు , కాంట్రాక్టర్ లతో సమావేశం నిర్వహించి అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బిల్లులు రికార్డ్ చేయడంలో ఉద్దేశ్య పూర్వకంగా జాప్యం చేసి కాంట్రాక్టర్లను అధికారులు , సిబ్బంది ఇబ్బంది పెట్టినట్లయితే ప్రత్యేకాధికారి గా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ కు లేదా తనకు నేరుగా ఫిర్యాదు చేయాలని అన్నారు. పూర్తయిన పనికి సంబందించి రికార్డులు సాధ్యమైనంత త్వరగా నమోదు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోయినా , నిర్ణీతగడువులోగా పూర్తి చేయకపోయినా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు సదరు కాంట్రాక్టర్ల పేర్లను బ్లాక్ లిస్ట్ లో చేర్చడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత కొత్త పనులను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్ , ఇ ఇ రామన్ తదితర ఇంజనీరింగ్ అధికారులతో పాటు పలువురు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# టస్మా అధ్యక్షుని సన్మానించిన ఎమ్మెల్యే కుంభం




వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):మొన్న జరిగిన ట్రస్మా ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన పాలకుర్ల వెంకటేశంను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అభినందించారు, మునుమందు ఉన్నత పదవుల పొందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నూతి రమేష్ మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సత్తిరెడ్డి, గరిషే రవి, కాసుల వెంకన్న గౌడ్, కంకల కిష్టయ్య, బాల్ నరసింహ సంజీవరెడ్డి కొండూరు సాయి తదితరులు పాల్గొన్నారు.

# లింగంపేట మైనారిటీ గురుకుల విద్యార్థి జిల్లా స్థాయిలో ప్రతిభ




కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్):-లింగంపేట్ మండల మైనారిటీ గురుకుల విద్యార్థి రాహుల్ జిల్లాస్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో మొదటి బహుమతి సాధించినట్లు ప్రిన్సిపల్ పి వెంకట రాములు తెలిపారు. ఈ సందర్భంగా డిస్టిక్ లెవెల్ ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతి పొందిన రాహుల్ ను డీఈఓ రాజు అభినందించి ప్రశంస పత్రం అందజేశారు. రాహుల్ రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పి వెంకట్రాములు తెలిపారు.

# చికెన్ తినొద్దని హెచ్చరికలు




పరకాల నియోజకవర్గం, (శుభోదయం న్యూస్): బర్డ్ ఫ్లూ నిర్ధారణ అయిన నేపథ్యంలో ప్రజలు కొన్ని రోజులు చికెన్ తినడం మానేయాలని ఏపీ తెలంగాణ ప్రభుత్వాలు హెచ్చరికలు జారీ చేసాయి. పరిసర ప్రాంతాల్లో లక్షలాది కోళ్లు మృత్యువాత పడ్డాయి. ఒక్కో పౌల్ట్రీ ఫామ్ లో రోజుకు పదివేల కోళ్లు మృతి చెందినట్లు సమాచారం. ఏపీ మరియు తెలంగాణలో అధికారులు అప్రమత్తమయ్యారు. కోళ్లు చనిపోతే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. పక్క రాష్ట్రంలోని పౌల్ట్రీ లో బర్డ్స్ ఫ్లూ వ్యాధి సోకుతున్నందుకు జిల్లాలోని కోళ్ల ఫారాల యజమానులు తగు జాగ్రత్తలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి సూచించారు.

# ఆధిపత్య పోరుతో ఆరు గ్యారెంటీలు మరచిన కాంగ్రెస్



మోత్కూరు మండల రిపోర్టర్ ( శుభోదయం న్యూస్): ఆధిపతి పోరుతో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన ఆరు గ్యరేంటిలను మరిచరని, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోణతం యాకుబ్ రెడ్డి అన్నారు. మంగళవారం విలేకరుల తో మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరకాలంలో మంత్రినుండి మండలపార్టీ అధ్యక్షునివరకు పదవుల పందెరంలో పోటీ పడటం తప్పా ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. ఆధిపత్యపోరులో ఆరుగ్యారెంటీల అమలు మరిచారని ఆరోపించారు. తుంగతుర్తి నియోజకవర్గం లో గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ మూడు వర్గాలుగా విడిపోయి బహిరంగానే విమర్శించుకుంటున్నారు. గతప్రభుత్వం హయాంలో మాజీ శాసనసభ్యులు గాదారి కిశోర్ కుమార్ తెచ్చిననిధులతో పనులను చేస్తూ కాలయాపన చేస్తున్నారన్నారు. తుంగతర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలిచి కొత్తగా చెచ్చింది, చేసింది ఏమిలేదన్నారు. కోట్లు నిధులు తెచ్చి, మోత్కూర్ మండలంలో అభివృద్ధి చేశాం అంటున్న ఎంఎల్ఏ జి ఓ కాఫీలతో బహిరంగ చర్చకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. మోత్కూర్ మండలంలో కాంట్రాక్టర్ నుండి కమిషన్ తీసుకునే విషయంలో పనులు ఆగినమాట వాస్తవం కాదా ప్రశ్నించారు. బి ఆర్ ఏస్ ప్రభుత్వంలో కేసీఆర్ అయిన, ఎంఎల్ఏ అయిన ప్రజలే మా బాస్ లు అంటే, కాంగ్రెస్ ఎంఎల్ఏ లు ప్రజలకు మీమె బాసులం, దానులం అని బెదిరిస్తున్నరని అన్నారు. వర్గాలుగా చీలిపోయి, ఎంఎల్ఏ వర్గ, మంత్రి వర్గం ని విమర్శించడం, మంత్రి వర్గం ఎంఎల్ఏ వర్గాన్ని విమర్శించడం, ఇద్దరు కలిసి బి ఆర్ ఏస్ పార్టీని, కేసీఆర్, కేటీఆర్ ను తిట్టడం తప్పా, ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఇప్పటికే ప్రజల్లో వతిరేకత పెరిగిందన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో తగిన రీతిన బుద్ధి చెపుతారని అన్నారు.

# శంకర్ పల్లి మండలం అంతప్ప గూడ గ్రామంలో వైభవంగా జరిగిన మల్లికార్జున బ్రమరాంబ కళ్యాణం.......



శుభోదయం ప్రతినిధి , శంకర్ పల్లి: ఫిబ్రవరి 11: రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలంలోని గ్రామంలో మంగళవారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవాలయంలో కొలువైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ కళ్యాణం లో గ్రామస్తులు అధిక మొత్తంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యారు. పూజారులు శంకరాచారి, కేదార్ చార్యులు మంత్ర ఉత్సవాలతో కళ్యాణాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నరసింహా గౌడ్, మల్లగోని బీరయ్య, కొండా దశరథ్, అచ్చుతాచారి, మర్రి రామ్ రెడ్డి, రమేష్, శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు నరేష్ కుమార్, జయరాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేలేంద్ర చారి, కండక్టర్ ఇందూరు రాజు, కరాటే రవీందర్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమ వితరణ చేశారు.

# జాతీయ స్థాయి స్పీడీ సేటింగ్ పిల్లలను అభినందించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్– సురేష్,(శుభోదయంన్యూస్)ఇటీవల తమిళనాడులోని మధురై లో జరిగిన 24న జాతీయ స్థాయి స్పీడీ సేటింగ్ చాంపియన్ పోటీ షిప్ పోటీల్లో గోదావరిఖని పట్టణానికి చెందిన జి. సాయిరిషిక్ %ూ/ూ%.సి. రాజేష్ అండర్ -10 కెటగిరిలో బంగారు మరియు రజత పథకాలుసాధించాడు.జీ.అఖిరా నందన్ . జి.రాజేష్ - అండర్ -8 కెటగిరిలో బంగారు పతకం మరియు రజత పథకాలు సాధించారు.పిల్లలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ పిల్లలకి వారి చేతుల మీదుగా మెడల్స్ సత్కరించిఅభినందనలు తెలియజేశారుఈ పిల్లలు ఇద్దరు కూడా నేషనల్ నుంచి ఇంటర్ నేషనల్ స్థాయిలో జరగబోయే స్పీడ్ స్కేటింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక అయ్యారు అని శాసన సభ్యులుఈ హోర్షం వ్యక్తము చేసారు.

# రంగరాజన్ పై దాడి తీవ్రంగా ఖండించిన సంగీత...



వరంగల్, శుభోదయం న్యూస్ : చిటోకురు దేవాలయం ప్రధానార్చకులు రంగరాజన్ పై ఇటివల జరిగిన దాడి ఘటనను బి.జె.పి. మహిళా మొర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజపురోహితు సంగీత తీవ్రంగా ఖండించారు. రంగరాజన్ మీద అమానుష దాడికి పాల్పడిన వారిపై లోతైన దర్యాప్తు చేసి కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటందని భావిస్తున్నాము. దేవాలయ పరిరక్షణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన రంగరాజన్ పై జరిగిన దాడి కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడిగా భావించరాదు. సామాజిక విలువలు, సనాతన ధర్మంతో ముడిపడిన అర్చక - దేవాలయాల వ్యవస్థపైన, మొత్తంగా హిందూ సమాజం పైన జరిగిన దాడిగా నేను భావిస్తున్నాను. సామాజిక సంరక్షణ కోసం కృషి చేస్తున్న రంగరాజన్ పై దాడి ఎంతమాత్రం క్షమించ రాదు. ధర్మరక్షణ ముసుగులో వ్యక్తిగత ప్రయోజనం కోసం స్వార్థ పూరిత చర్యలకు పాల్పడే వారిని ఎంతమాత్రం ఉపేక్షించకూడదు.ఇటువంటి వారి ని విచారించి ఇటువంటి ఘటనలు పునారావృతం కాకుండా చూడాలని కోరుకుంటున్నాను.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన “పొలం పిలుస్తుంది” కార్యక్రమం!




టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- టంగుటూరు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని సూరారెడ్డిపాలెం వల్లూరు గ్రామాల్లో మంగళవారం ‘పొలం పిలుస్తుంది’ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టంగుటూరు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీమతి జి స్వర్ణలత మాట్లాడుతూ రబీ 2024-25 సీజన్ కి గాను పంటలు సాగు చేసిన రైతులు తమ వివరాలను వ్యవసాయ సహాయకులు ద్వారా ఈ - పంటలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో సాగుచేసిన వరి శనగ పొగాకు పంటలను సందర్శించిన ఆమె శనగ పంట సాగుచేయడం ఆలస్యమైన కారణం శనగ పంటకు ‘తుప్పు తెగులు’ వచ్చే అవకాశం ఉన్నందున పంట తొలి దశ నుండి తెగులు మందు హెక్సకొనజోల్ (కాంటాప్) 500 మి.లీ ఒక ఎకరాకి పిచికారి చేసుకున్న ఎడల తుప్పు తెగులు రాకుండా నివారించుకోవచ్చునన్నారు. పొలం ఉన్న రైతులందరూ తప్పనిసరిగా ‘అగ్రీ స్టాక్’ నందు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శ్రీమతి జి సౌమ్య ఎంపీఈవో అజయ్ విస్తరణాధికారులు శ్రీనివాసరావు వెంకటేశ్వర్లు ఇరు గ్రామాల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# వంశీ కుటుంబ సభ్యులను పరామర్శించిన సామేలు



మోత్కూరు మండల రిపోర్టర్ ( శుభోదయం న్యూస్):మోత్కూర్ మండల మోత్కూర్ మున్సిపాలిటీ పరిధి కొండగడపకు చెందిన యువకుడు దొంద వంశీ మృతి చెందాడు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మంగళవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రామచంద్ర గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బాలరాజు గౌడ్, నాయకులు యాదయ్య, వేణు, లక్ష్మయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు దొండ నరేష్, మహేష్, తొంట నరేష్ పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధికి పెట్టుబడులు పెట్టండి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన అమెరికా కాంగ్రెస్ సభ్యులు సేనేటర్స్ రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో..



రామగుండం మండలం రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్) : రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆద్వర్యంలోమంగళవారం హైదరాబాద్ లో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అమెరికా కు చెందిన కాంగ్రెస్ సభ్యులు, సెనేటర్లుకలిశారు.రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలు,ఐటి రంగాన్ని మరింతఅభివృద్ధి, వాణిజ్య సంబందాలు,విద్యా,వైద్య, మౌళిక వసతుల పైచర్చించారు.అమెరికా తెలంగాణ లో పెట్టుబడులు పెట్టుతే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి అమెరికా కాంగ్రెస్ సభ్యులకు వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి,భవిష్యత్తు



ప్రణాళికల, పై అమెరికా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణా అభివృద్ధి కి తమవంతుసహాయసహకారాలు అందిస్తామని అమెరికా ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో అమెరికా కాంగ్రెస్ సభ్యులు,సెన్ టర్లు,తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి జిఎం లలిత్ కుమార్ గారిని కలిసిన మైనార్టీ సోదరులు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్) మన ప్రియతమ నాయకులు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి ఆదేశాల మేరకు ఈరోజు జిఎం ఆఫీస్ లో సింగరేణి జిఎం లలిత్ కుమార్ గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపి స్వీట్లు తినిపించడం జరిగిందిఅనంతరం మైనార్టీ సోదరులు మాట్లాడుతూ గోదావరిఖని: 5 ఇంక్లైన్ ఏరియా ఖభారస్థాన్ గ్రేవ్ యార్డ్ లో వీధిలైట్లు మంచినీటి సదుపాయం లేక ప్రజలందరూ చాలా ఇబ్బంది పడ్డారు గత పాలకుడు చేసిన నిర్లక్ష్యం చాలాసార్లు ఫిర్యాదు చేయడం జరిగింది. ఒక్కసారి కూడా స్పందించలేదు.ఈ యొక్క విషయాన్ని మన ప్రియతమ నాయకులు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నగారి దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే గారు జిఎం లలిత్ కుమార్ గారికి చెప్పడం జరిగింది.సింగరేణి జిఎం లలిత్ కుమార్ త్వరగా స్పందించి అభివృద్ధి చేయడం జరిగింది. ఈరోజు సింగరేణి జిఎం లలిత్ కుమార్ గారిని కలిసి మైనార్టీ సోదరుల పక్షాన కృతజ్ఞతలు తెలిపి స్వీట్లు తినిపించడం జరిగింది.ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ప్రారంభించిన అన్నగారు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్లి గారికి సింగరేణి జిఎం లలిత్ కుమార్ గారికి మైనార్టీ పక్షాన పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపిన మైనార్టీ సోదరులు ,మజీద్ పెద్దలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు.

# సింగరాయకొండ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డి.ఎస్.పి




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ) ఒంగోలు డి.ఎస్.పి సింగరాయకొండ పోలీస్ స్టేషన్ను సందర్శించారు సందర్భంగా ఒంగోలు డిఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది పబ్లిక్ని అవగాహన కల్పించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసిందిగా అలాగే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా ఉంటూ వారి సమస్యలను త్వరతగతిన పరిష్కరించేలాగా చూడాలని సిబ్బందికి నిర్దేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సి ఐ సిహెచ్ హజరత్తయ్య సింగరాయకొండ ఎస్సై బి మహేంద్ర మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై గ్రామాలలో అవగాహన గ్రామసభలు నిర్వహించిన యాడికి సీఐ



యాడికి ఫిబ్రవరి 11 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ ) అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మరియు తాడిపత్రి ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి ఉత్తర్వులు మేరకు యాడికి ఇన్స్పెక్టర్ ఎం. ఈరన్న మరియు సిబ్బంది తోటి ఫ్యాక్షన్ గ్రామాలైన నిట్టూరు, గుడిపాడు, కుందనకోట మరియు కమలపాడు గ్రామాలను సందర్శించి ఆయా గ్రామాలలో గ్రామ సభ నిర్వహించి ప్రజలతో సమస్యలను తెలుసుకుని, ఏదైనా సమస్య ఉంటే ముందుగా పోలీసులకు తెలియజేయాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం అయినది. గ్రామ సందర్శనలో భాగంగా ఆయా గ్రామ ప్రజలకు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్ , ట్రాఫిక్ అవేర్నెస్, డయల్ 100 మరియు సైబర్ వాలంటీర్ గురించి వివరించి ప్రజలు సైబర్ క్రైమ్ బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించడమైనది. ఈ కార్యక్రమంలో యాడికి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.....

## స్పీడ్ బ్రేకర్లకు మరమ్మత్తులు నిర్వహించిన టిడిపి నాయకులు



యాడికి ఫిబ్రవరి 11 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ ) తాడిపత్రి టిడిపి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికి మండలంలోని మెయిన్ రోడ్డు వినాయకుని గుడి మరియు ఎస్ వి సప్లయర్స్ దగ్గర స్పీడు బ్రేకర్ సగం మాత్రమే ఉండడంతో ఇక్కడ యాక్సిడెంట్లు జరుగుతున్నాయని టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు కి కాలనీవాసులు తెలియజేయడంతో తక్షణమే ఆయన క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి ని అడగడంతో ఆయన వెంటనే తారు మిక్సింగ్



ను పంపించడం జరిగింది. సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించి స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయించినందుకు , క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వ గోపాల్ రెడ్డి కి, టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు టౌన్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, మాజీ ఎంపీటీసీ దడియాల ఆదినారాయణ తాడిపత్రి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు తాంద్ర విక్రమ్, మైనార్టీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, ఐ టి డి పి దామినేని నరసింహ చౌదరి, ఎస్ వి సప్లయర్స్ నరేంద్ర, వలి, బాలు, శివ తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి నారీ శక్తి కీలకం : విద్యావేత్త శ్రీనివాసరావు



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : దేశాభివృద్ధికి నారీ శక్తి ఎంతో కీలకమని విద్యావేత్త నారాయణపురం శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ సైన్స్ మహిళలు,బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా శాస్త్రవేత్త మేడం క్యూరీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో విద్యావేత్త శ్రీనివాసరావు మాట్లాడుతూ సైన్స్, టెక్నాలజీలో మహిళలు, బాలికలు పోషించే కీలకపాత్రను సమాజం గుర్తించేందుకు వార్షిక అంతర్జాతీయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. మహిళలకు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సమాన అవకాశాలు, తగిన ప్రోత్సాహం కోసం మహిళా శాస్త్రవేత్త మేడం క్యూరీ జయంతి రోజున ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైన్స్- టెక్నాలజీ రంగాల్లో, పరిశోధనల్లో మహిళల మేధాశక్తి పురుషులతో సమానంగానే గాక , ఒకింత ఎక్కువే చేసి చూపగలమని నిరూపించిన మేరీ క్యూరీ వంటి శాస్త్రవేత్తలు ఎందరో ఉన్నారన్నారు. మహిళలకు సైన్స్ లో తగిన అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టించగలరని చరిత్ర చెబుతోందన్నారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మెడికల్ రంగాల్లో మహిళలు సత్తా చాటితే దేశ అభివృద్ధికి నారీ శక్తి ఎంతో దోహదపడుతుందన్నారు. వినూత్న ఆలోచనలను, ఆవిష్కరణలను, అభివృద్ధి చెందే అవకాశాలను సమాజం కోల్పోకుండా బాలికల్లో స్కూలు స్థాయి నుంచే సైన్స్ పట్ల ఆసక్తిని గమనించి ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది భాగ్యమేరి, సఫ్తాఫ్ బేగం, అరుణ కుమారి, నారాయణమ్మ, వార్డెన్ సుభాని, లూర్ధుమర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతనియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి : ఎస్సై శివ శంకర్ గౌడ్



వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ - వీసీ.సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): మంగళవారం డక్కిలి సబ్ ఇన్స్పెక్టర్ శివ శంకర్ గౌడ్ మాధవయ్య పాలెం రోడ్డు లో వాహనాలు తనిఖీలు చేశారు వాహనదారులకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే వాహనదారులు పాటించవలసిన నియమాలు సూచించారు, వివిధ పనులు అవసరాల కోసం బయటికి వెళ్లిన ప్రజలు సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ లేకపోవడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. వారి కుటుంబాలు అనాధలుగా మిగులుతున్నారని ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెంట్ ధరించాలని సూచించారు. అలాగే ఫోర్ వీల్ డ్రైవింగ్ చేసే వాళ్లు కూడా సీటు బెల్టు తప్పనిసరి పెట్టుకోవాలి అని అన్నారు మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడినప్పుడు సంబంధించిన తల్లిదండ్రుల పైన కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యం గా నెంబర్ ప్లేట్ లేకుండా కనిపించే వాహనాలు పట్టుబడినప్పుడుసీజ్ చేస్తామని తెలిపారు. మద్యం మత్తులో డ్రైవింగ్, రాంగ్ రూట్లో డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా వంటి నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేయ్యోద్దని జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని మీ కుటుంబాన్ని సురక్షితంగా ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ పై ప్రత్యేక నిఘా పెట్టి నట్లు తెలిపారు. మండలంలో గంజాయి రవాణా,గంజాయితాగేవారి పేరు తనుకు చెప్పినట్లయితే మత్తు పదార్థాలపై సమాచా రం అందిస్తే వారి పేరు గోప్యంగా ఉంచు తామని కావున మాకు సమాచారం అందించాలన్నారు. యువత మత్తు పదా ర్థాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు మార్గాన్ని ఎంచుకోవాలాన్నారు. ఈ తనిఖీ లో పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ గురవయ్య రవితేజ వెంకటేశ్వర్లు వెంకటరమణ పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ సిఆర్ఎంటీ గా అవార్డు అందుకున్న పాదర్తి పురుషోత్తం




కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలం పెద్దపవని స్కూల్ లో జిల్లా ఉత్తమ సిఆర్ఎంటీ అవార్డు అందుకున్న పాదర్తి పురుషోత్తానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగళవారం సన్మాన కార్యక్రమం నిరహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ కష్టపడి పని చేసినవారికి ఫలితం తప్పక కలుగుతుందని తెలిపారు. అనంతరం షాపూర్ టీచర్ మాట్లాడుతూ 13 సంవత్సరాల నుండి మన పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే పలు ప్రయోజనాలను పాఠశాలకి చేరవేస్తూ ఉదాహరణకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, నాడు- నేడు,ఎంఆర్సి నుండి వచ్చే సమాచారం క్లటర్ నుండి పాఠశాల సమాచారం వంటి సేవలు అందించారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారిక సమాచారం లేనిది ఎవరికి ఎటువంటి జిరాక్స్ ఇవ్వవద్దు: ఏడి శ్రీనివాసరెడ్డి



యాడికి ఫిబ్రవరి 11 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ ) మండల కేంద్రంలోని పలు కాలనీలలో సెంట్రల్ స్కీం ద్వారా అమౌంట్ వస్తుంది అని చెప్పి ఆధార్ జిరాక్స్, అకౌంటు జిరాక్స్,వీవర్ కార్డు జిరాక్స్ మరియు 100 రూపాయలు డబ్బులు తీసుకుని కలెక్ట్ చేస్తున్నారన్న సమాచారం మూడు రోజులుగా యాడికి లోని వివిధ వాట్సప్ గ్రూపులలో హల్చల్ చేస్తోంది. ఈ క్రమంలో అనంతపురం చేనేత జౌళి శాఖకు శుభోదయం విలేకరి బండారు బాలకృష్ణ సమాచారం అడగగా అటువంటి స్కీం ఏదీ లేదని చేనేత కార్మికులు ఎవరు జిరాక్సు మరియు అమౌంటు ఇవ్వవద్దని అలా ఇచ్చిన వారు ఎవరైనా ఉంటే జిరాక్సు మరియు అమౌంటు వెనక్కి తీసుకోవాలని ఏడి శ్రీనివాసరెడ్డి తెలియజేయడం జరిగింది. అటువంటి పథకాలు ఏవైనా ఉంటే మేమే మీ ఊరికి వచ్చి సమాచారం తెలిపి డైరెక్ట్ గా మేమే జిరాక్స్ లు తీసుకుంటామని, అనధికారికంగా ఎవరికి ఎటువంటి జిరాక్సు మరియు అమౌంట్ ఇవ్వవద్దని ఏడిఓ పోలా శ్రీనివాసులు తెలియజేయడం జరిగింది. చేనేత కార్మికులు ఎవరూ కూడా అనధికారికంగా జిరాక్స్ లు ఇవ్వవద్దని ఏడి ఆఫీస్ తరపున తెలియజేశారు..

## పసుపు సైనికుడు షేక్ నాయబ్ రసూల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన టిడిపి శ్రేణులు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర శుభోదయం న్యూస్ : కనిగిరి నియోజకవర్గం పామూరుకు చెందిన సీనియర్ టిడిపి యువ నాయకులు షేక్ నాయబ్ రసూల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన పామూరు టిడిపి ముస్లిం నాయకులు, నాయబ్ రసూల్ అభిమానులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న మండల కేంద్రంలో రాజకీయాలు ప్రారంభించి రాష్ట్రస్థాయికి ఎదగడం అసామాన్యమైన విషయమని వారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ తో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉండడం విశేషం అని వారన్నారు.వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో కేసులను ఎదుర్కొని, వైసీపీ ప్రభుత్వం పై పోరాటం కొనసాగించిన నాయబ్ రసూల్




యువతకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఆర్ఆర్ రఫీ, కావేరి రసూల్, పత్తు మస్తాన్, వై అస్లీమ్, ముబీనా మౌలాలి, పులి నాయభా, వార్డు మెంబర్ సుభాని పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పండిట్ దీన దయాల్ ఆలోచన విధానాలను, దేశభక్తిని ప్రతి ఒక్కరూ అనుసరించాలి



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర శుభోదయం న్యూస్: కనిగిరి నియోజకవర్గం పామూరు మండల బిజెపి స్థానిక కార్యాలయంలో బిజెపి పామూరు మండల అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను అధ్యక్షతన శ్రీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన బిజెపి నాయకులు. కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా హాజరైన కనిగిరి నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య మాట్లాడుతూ దీనదయాళ్ ఉపాధ్యాయ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త. 1937లో మొదటి కొద్దిమంది స్వయంసేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగారు అని అన్నారు.1952లో



భారతీయ జన సంఘ్ లో చేరి ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. 1967లో జన సంఘ్ అధ్యక్ష పదవి చేపట్టేవరకు ఆ పదవిలో కొనసాగారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ వారపత్రిక పాంచజన్య, లక్నో దినపత్రిక 'స్వదేశ్'లకు సంపాదకీయులుగా వ్యవహరించారు అని అన్నారు.వికేంద్రీకృత రాజకీయ వ్యవస్థ, స్వావలంబన కల ఆర్థిక వ్యవస్థలు గ్రామాభివృద్ధికి ప్రధాన ఆధారం అని భావించారు.ారతదేశం ఒక స్వతంత్ర, స్వాలంబన దేశంగా ఉండాలని భావించేవారు . వ్యక్తివాదం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం, కమ్యూనిజం, పెట్టుబడిదారీ విధానం వంటి పాశ్చాత్య భావనలపై భారతదేశం ఆధారపడ కూడదని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతర పాశ్చాత్యీకరణ నుండి బయటపడటానికి భారతదేశానికి ఇది అత్యవసరం దీన్‌దయాల్అభిప్రాయపడ్డారు. అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సింగరాజు శివకృష్ణ,పెరమణ విజయ కుమార్ ఆచారి, కొప్పరపు వెంకట సుబ్బారావు, జాజం చిన సుబ్బయ్య, కొత్తూరు వెంకట హరగోపాల్, దేవిశెట్టి పవన్ కుమార్, పాడే అరవింద్, పందిటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటు,( స్టెమి) పై రోగులకు, వైద్య సిబ్బందికి అవగాహన



పెద్ద దోర్నాల మండల రిపోర్టర్-ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యుల ఆధ్వర్యంలో గుండెపోటు( స్టెమి) పై రోగులకు, ప్రజలకు, వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్, మెర్సీ ప్రియాంక, డాక్టర్,ఆంజనేయులు, డాక్టర్ లావణ్య లుమాట్లాడుతూ పట్టణ మరియు గ్రామీణ ప్రాంత ప్రజలకు గుండెపోటు నొప్పితో ప్రాణాలు కోల్పోరాదనే ఉద్దేశ్యముతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము స్టెమి చికిత్సతో గుండెకు భరోసానిస్తుందని అన్నారు. గుండె నొప్పి రావడం ఎడమ చేయి భుజం లాగటం ఉన్నట్టుండి, బరువు పెరగడము, స్పృహ తప్పి పరిపోటము వంటివి గుండెపోటుకు సంకేతాలు అన్నారు. ఈ లక్షణాలను గుర్తించిన వెంటనే రక్తనాళాలు మూసుకుపోయిన మొదటి కొన్ని గంటల్లోనే చికిత్స పొందిన రోగులు బ్రతికే అవకాశం ఎక్కువగా ఉందని, రోగిని ప్రభుత్వ వైశాలకు తీసుకొని వస్తే వైద్యులు తగు పరీక్షలు నిర్వహించి జిల్లా లో ఉన్నటువంటి గుండె వైద్యులను సంప్రదించి వెంటనే వారికి 45 వేల రూపాయల విలువగల టె నీ క్లి ప్లస్ ఇంజక్షన్ చేస్తారని, ఇదిరక్తము గడ్డ కట్టకుండా పనిచేస్తుందని అన్నారు. రోగి కోలుకున్నాక ఒంగోలులోని ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం పేపర్ చేస్తారని అన్నారు. ఖరీదైన ఇంజక్షన్ ను పేద ప్రజలు ప్రాణాలు కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఉచితంగా సరఫరా చేస్తుందని దోర్నాల( మన) ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయని మండల ప్రజలు, పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గుండె నొప్పి వచ్చిన వెంటనే108 కి ఫోన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్, మెర్సీ ప్రియాంక, డాక్టర్, ఆంజనేయులు, డాక్టర్, లావణ్య, ఫార్మసిస్ట్ వెంకట పిచ్చిరెడ్డి, హెడ్ నర్స్ ఎలిజిబెత్, వైద్య సిబ్బంది, ప్రజలు, రోగులు, తదితరులు పాల్గొన్నారు.

## శానంపూడి మరియు కనుమల్ల గ్రామాల్లో వ్యవసాయ మరియు అనుబంధ సంస్థల వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): సింగరాయకొండ మండలంలో ని శానంపూడి మరియు కనుమళ్ళ గ్రామాలలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. మండల వ్యవసాయ అధికారి వి సుధాకర్ మాట్లాడుతూ పొలం కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని 11 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్యను పొందవలసినదిగా తెలియజేశారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్, పంటల భీమా, వ్యవసాయ యాంత్రీకరణ, అన్నదాత సుఖీభవ,సబ్సిడీ లో విత్తనాలు మొదలైనటువంటి పథకాలు పొందుట కొరకు ఈ ఫార్మర్ రిజిస్ట్రీని ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందని తెలియజేసినారు.ఈ కార్యక్రమం మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు తమ సమీప రైతు సేవ కేంద్రాలలో ఈనెల 25 లోపు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, మరియు ఆధార్ కి లింకు చేయబడిన ఫోన్ నెంబర్ వివరాలతో రైతు సేవ కేంద్రాలలో నమోదు చేసుకోవలసినదిగా సూచించారు. అనంతరం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిణి వెంకట శేషమ్మ, మండల వ్యవసాయ అధికారి క్షేత్ర సందర్శన శనగ పంటలో చేయడం జరిగినది. శనగ లో సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెంకటరమణ పాల్గొని సేంద్రియ వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు.

## ప్రకాశం జిల్లా

## వైఎస్ఆర్సిపి జిల్లా సెక్రెటరీ ఆక్టివిస్ట్ గా సింగ ప్రసాద్..

### వైఎస్ఆర్సిపిఐటి విభాగం అధ్యక్షులుగా దొండేటి నాగేశ్వర రెడ్డి నియామకం





దోర్నాల మండలం రిపోర్టర్–ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి గౌరవనీయులు "శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి"ఆదేశాల మేరకు ఎర్రగొండపాలెం నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవనీయులు" శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్"ఆశీస్సులతో "ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా సెక్రెటరీ ఆక్టివిస్ట్ గా సింగా ప్రసాద్, వైఎస్ఆర్సిపి ఐటి విభాగం అధ్యక్షులుగా దొండేటి నాగేశ్వర రెడ్డి" నియమింప బడటంతో దోర్నాల మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ శ్రీ గంటా వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో దోర్నాల మండల వైఎస్సార్సీపి నాయకులు మరియు కార్యకర్తలు వారిని చాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండలం వైఎస్ఆర్సిపి నాయకులు అల్లు రాంభూపాల్ రెడ్డి, లాలూ నాయక్, యక్కంటి లింగారెడ్డి, ఒంటేరు నాగేశ్వరరావు ,యక్కంటి వెంకటేశ్వర రెడ్డి,మరియు దోర్నాల మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## అందరి కృషితో వెట్టి చాకిరి నిర్మూలన సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య






సింగరాయకొండ' మండల రిపోర్టర్ – పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ): వెట్టి చాకిరి నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని కార్మిక శాఖ ఐసీడీసీ, మరియు సాంత్వన సేవా సమితి, సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సింగరాయకొండ లోని స్థానిక రైల్వే రోడ్డు కూడలిలో నిర్వహించిన అవగాహన మొబైల్ ప్రచార రథాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమైక్య కృషితో వెట్టిచాక నిర్మూలన సాధ్యమని ఆయన తెలిపారు. బాలలకు వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించే బాధ్యత మనందరిపై ఉందన్నారు ఈ సందర్భంగా ఆయన వెట్టిచాకిరికి సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. ఐ సి డి స్ సూపర్వైజర్ రిజ్వాన మాట్లాడుతూ వెట్టిచాకిరిని సంపూర్ణంగా నిర్మూలించడమే లక్ష్యంగా అందరం కృషి చేయాలన్నారు. సాంత్వన సేవా సమితి డైరెక్టర్ రావినూతల జయ కుమార్ మాట్లాడుతూ వెట్టిచాకిరి కార్మికులను రక్షించుకునేందుకు వారికి పూర్తిస్థాయి పునరావసం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర హై స్కూల్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, ఐ సి డి స్ సిబ్బంది, సచివాలయం మహిళా కానిస్టేబుల్స్, సార్డ్స్ సిబ్బంది సుమన్, సాంత్వన సిబ్బంది మెత్తల్లా రాజారావు, డొక్కా కిషోర్ బాబు, ఎం విక్టర్ పాల్, ఎం మాలకొండయ్య పాల్గొన్నారు.

## హత్యకు గురైన సాఫ్ట్ వేర్ ఉద్యోగి ప్రసాద్ తల్లిదండ్రులను పరామర్శించిన ఎమ్మెల్యే బేబీ నాయన..!!!



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్. (శుభోదయం న్యూస్):తెర్లాం మండలం నెమలాం గ్రామ శివారులో హత్యకు గురైన సాఫ్ట్ వేర్ ఉద్యోగి కోనారి ప్రసాద్ భౌతిక కాయాన్ని బాడంగి ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించగా, ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)ఆసుపత్రికి చేరుకుని, డాక్టర్లతో మాట్లాడి త్వరితగతిన పోస్టుమార్టం పూర్తి చేసి తల్లిదండ్రులకు అప్పగించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు..అలాగే, ప్రసాద్ తల్లిదండ్రులతో మాట్లాడి వారిని ఓదార్చారు బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయణరావు గారితో మాట్లాడి హత్యకు పాల్పడిన వారిని వెంటనే పట్టుకుని, కఠినంగా శిక్షపడేలా చెయ్యాలని ఆదేశించారు.. జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్ గారితో కూడా ఫోన్ లో మాట్లాడి, వీలైనంత త్వరగా నిందితులను అరెస్టు చేయవలసినదిగా కోరారు.!!

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన 60 కుటుంబాలు..



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్. (శుభోదయం న్యూస్):బొబ్బిలి మండలం రాముడువలస గ్రామం, ఎస్సీ కాలనీ నుండి 60 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈరోజు సాయంత్రం బొబ్బిలి కోటలో శ్రీ చింతాడ జయప్రదీప్ కుమార్ గారు మరియు చింతాడ డేవిడ్ గారి ఆధ్వర్యంలో వీరంతా ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)సమక్షంలో తెలుగుదేశం కండువాలు కప్పుకున్నారు.!!



## ఎమ్మెల్యే బేబీనాయన గారికి మొదటి శుభలేఖను ఇచ్చి, తన వివాహానికి ఆహ్వానించిన బుడా చైర్మన్ శ్రీ తెంటు లక్ష్మ నాయుడు..

విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్. (శుభోదయం న్యూస్):బుడా చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మ నాయుడు గారి వివాహ వేడుక సందర్భంగా, మొదటి శుభలేఖను సోదర సమానులైన ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)ఈరోజు అందజేశారు.. ఈ సందర్భంగా లక్ష్మ నాయుడు గారికి ఎమ్మెల్యే బేబీనాయన అభినందనలు తెలిపారు.!!

## బంగారం దొంగలను పట్టుకున్న బొబ్బిలి పోలీసులు...!

## పట్టణ సీఐ సతీష్ కుమార్ ను అభినందించిన జిల్లా ఎస్పీ...!



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన.శ్రీనివాస్. (శుభోదయం న్యూస్):ఈనెల బొబ్బిలి పట్టణ బంగారుపు షాపు యాజమాని గ్రంధి రవి ఇంట్లో బంగారం 45 తులాలు, నగదు పది లక్షల 50 వేల రూపాయలు ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు గ్రంధి రవి బొబ్బిలి పట్టణ సిఐ కె సతీష్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు పై తక్షణమే పట్టణ సీఐ కల సిబ్బందితో దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించారు. విజయనగరం నుండి క్లోజ్ టీం వచ్చి తనిఖీలు నిర్వహించారు. ఈ సంఘటన జరిగి సుమారు పది రోజుల లోపే దొంగతనానికి పాల్పడిన దొంగలను మంగళవారం పాత బొబ్బిలి మెట్టు, హనుమాన్ జంక్షన్ వద్ద పట్టుకున్నారు. వారిలో బొబ్బిలి మండలం గున్న తోటవలస గ్రామానికి చెందిన పెంకి శ్రీనివాసరావు, బొబ్బిలి పట్టడం పాత బొబ్బిలి కి చెందిన బత్తుల సర్వేశ్వరరావు, శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలానికి చెందిన ముద్దాన నర్సింగరావు లను పట్టుకున్నారు. మీరు దొంగలించిన బంగారాన్ని కరిగించి కడ్డీలుగా తయారు చేసి వాటిని ఒరిస్సా రాష్ట్రం రాయగడలో అమ్మేందుకు స్థానిక పాత బొబ్బిలి మెట్టు హనుమాన్ జంక్షన్ వద్ద బస్సు కోసం ఎదురుచూస్తున్నట్లు రాబడిన సమాచారంతో బొబ్బిలి పోలీసులు, పట్టణ సీఐ కే సతీష్ కుమార్ తన సిబ్బందితో కలిసి వారిని పట్టుకున్నారు. వీరి వద్ద నుండి ఆ బంగారం కడ్డీని స్వాధీనం చేసుకుని విచారించగా ఈ ముగ్గురితోపాటు నాలుగో వ్యక్తి పోలా భాస్కరరావు, పరారీ లో ఉన్నట్లు గుర్తించారు. పరారీలో ఉన్న వ్యక్తిని అతి త్వరలోనే పట్టుకుంటామని ఈ సందర్భంగా సిఐ కే సతీష్ కుమార్ తెలిపారు. వీరిపై తక్షణమే కేసు నమోదు చేసి బొబ్బిలి ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. ఈ కేసు చాకుచక్యంగా బొబ్బిలి పట్టణ సీఐ కే, సతీష్ కుమార్ తన సిబ్బందితో దొంగతనం కేసును చేదించడం వలన విజయనగరం జిల్లా ఎస్పీ రకుల్ జిందాల్ కే, సతీష్ కుమార్ ను తన సిబ్బందిని అభినందించారు.

## చీరాల ఓడరేవులో సామూహిక సాగర హారతి





చీరాల, శుభోదయం న్యూస్ : హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో12వ తేదీ ఫిబ్రవరి బుధ వారం రోజున చీరాల ఓడరేవులో ఆంజనేయ స్వామి విగ్రహంకి ఎదురుగా సముద్రం ఒడ్డున బుధవారం పౌర్ణమి రోజు సాయంత్రం నాలుగు గంటల నుండి భజన కార్యక్రమం, పంచ అమృతాలతో స్ఫటిక శివలింగానికి అభిషేకం, అనంతరం మంత్రపుష్పం మరియు సాగర హారతి కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు, ఈ కార్యక్రమానికి వాడరేవు ప్రాంత ప్రజలు మరియు చీరాల పరిసర ప్రాంత ప్రజలందరూ అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని శివ అనుగ్రహం మరియు సాగర అనుగ్రహం పొందాలని తెలిపిన తాడివలస దేవరాజు.

## 43వ మాస్టర్ అథ్లెటిక్ మీట్ లో మూడు మెడల్స్ సాధించిన పావులూరి శ్రీధర్






ఒంగోలు, శుభోదయం న్యూస్ : పావులూరి శ్రీధర్ జన విజ్ఞాన వేదిక మరియు ప్రకాశం జిల్లా డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి పావులూరి శ్రీధర్ ఈ నెల 43మాస్టర్ అథ్లెటిక్ 7,8,9 లలో నీలం సంజీవ రెడ్డి పీటీసీ స్టేడియం, అనంతపురం లో జరిగింది. 65o ఏజ్ గ్రూపులో 3 మేడల్స్ సాదించారు. (రెండు సిల్వర్, ఒక బ్రోనజ్ ) 5 కి.మీ, 100400 రనింగ్ లో ఫిజికేం లేబర్టోరీస్ %ూయి ాుణ% అధినేత సీసీ కేశవరావు.... ప్రతి సంవత్సరం మేడల్స్ సాధిస్తున్నారు పి. శ్రీధర్ ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ అభినందనలు తెలియజేసారు...ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొల్లా మధు, మరెళ్ల సుబ్బారావు, యన్. శరత్ బాబు, బి. శ్రీరామ్ మూర్తి, కంచర్ల వెంకటేశ్వరులు, చిన్నాజీ, వెంకటేశ్వరులు

## యువత రక్తదానం చేయాలి. శ్రీరామ్ మురళి



కనిగిరి రిపోర్టర్ – జి ప్రసాదు రావు (శుభోదయం న్యూస్): సిఎస్పురం మండలం రామాపురానికి చెందిన భూసిరాజు వంశీ 20 సంవత్సరాల వయసు గల వ్యక్తికి యాక్సిడెంట్ అయ్యి హర్షిత హాస్పిటల్ లో చికిత్స పొందుండగా ఓ పాజిటివ్ బ్లడ్ అవసరమని మానవతా సంస్థకు తెలియజేయగానే, గార్లపేట హైస్కూల్లో పనిచేస్తున్న, మాథ్స్ టీచర్, శ్రీరామ్ మురళి తను వెంటనే బ్లడ్ ఇవ్వడం జరిగింది. ఇది తను 26వ సార్ ఇవ్వడం. యువత ఇలాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ బ్లడ్ డొనేషన్ కి ముందుకు రాగలరని మనవి. ఈ కార్యక్రమంలో బచ్చు వెంగయ్య గుప్తా,వై. హరిబాబు, తదితరులు పాల్గొన్నారు. బ్లడ్ డొనేట్ చేయడంలో మురళి ఎంతో ఉత్సాహంగా పాల్గొంటూ ఆపదలో ఉన్న వ్యక్తిని ఆదుకోవడం ఎంతో అభినందనీయమని, మానవతా చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాసులు, డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎంపి శేఖర్, ప్రెసిడెంట్ తాని గుండాల శ్రీనివాస్ రెడ్డి, విజేత డైరెక్టర్ అరుణోదర్ శ్రీరామ్ మురళికి అభినందనలు తెలియజేశారు.

## కమల పాడు గ్రామంలో ఉచిత కంటి పరీక్షలు



యాడికి ఫిబ్రవరి 11 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ )మండల పరిధి లోని కమలపాడు గ్రామం లో తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు 48 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 4 గురిని కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారిని గుర్తించారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి అవసరమైన మందులు ఉచితంగా అందచేశారు.కార్యక్రమాన్ని యాడికి పి హెచ్ సీ మెడికల్ ఆఫీసర్



డా.పరమేశ్వర్ పర్యవేక్షించారు . ఈ కార్యక్రమంలో 104 డి ఇ ఓ ఏ అనిల్ , యం పి హెచ్ ఏ లు మద్దిలేటి, జీనత్ ,ఆశా కార్యకర్త సీ.సావిత్రి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రానైట్ వ్యర్థాలను అనుమతించని ప్రాంతాల్లో వేయొద్దు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి.



కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాదరావు శుభోదయం న్యూస్: స్థానిక అమరావతి గ్రౌండ్స్లో మైనింగ్, ఆర్ అండ్ బి అధికారులు మరియు గ్రానైట్ యజమానులతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి వెల్లడి. ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా, నిర్దేశించిన నియమావళి ప్రకారం గ్రానైట్ వ్యర్థాలను నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారుగ్రానైట్ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని, పరిసరాల పర్యావరణం దెబ్బతింటుందని ఎమ్మెల్యే తెలిపారు. మైనింగ్ శాఖ, ఆర్ అండ్ బి అధికారులు ఈ విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రానైట్ యజమానులు కూడా ప్రభుత్వ నిబంధనలను పాటించి, వ్యర్థాలను వర్గీకరించి, తగిన ప్రదేశాల్లోనే పంపించాలని హితవు పలికారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారుఈ సమావేశంలో మైనింగ్, ఆర్ అండ్ బి అధికారులు మరియు గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు పాల్గొన్నారు.

## హిందూ ధార్మిక సంస్థల దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలి

### ఆలయ అర్చకులు, మాజీ శాసనసభ్యులు మిట్ట పార్థసారధి



ఉమ్మడి, అనంతపురం జిల్లా బ్యూరో – నరేంద్ర (శుభోదయం న్యూస్ ): సత్య సాయి జిల్లా కదిరి పట్టణంలో ఈరోజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చిలుకూరి బాలాజీ దేవాలయంలో నిత్యం శ్రీవారికి పూజా కైంకర్యాలు నిర్వహిస్తూ ధర్మ పరిరక్షణకి, ఆలయసంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపన పడుతున్న "శ్రీ రంగరాజన్" పై కొద్దిమంది హిందువుల ముసుగులో విచక్షణా రహితంగా భౌతిక దాడులకు పాల్పడ్డారు.ఈ దాడులను ఖండిస్తూ ఈరోజు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ముందు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ నరసింహ వసంతాచార్యులు, కుమార్ రాజా స్వామి వార్లు ,హిందూ ధార్మిక సంస్థలు,వివిధ కులసంఘాల ప్రతినిధులు ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ చిలుకూరి బాలాజీ దేవాలయం అర్చకులు "శ్రీ రంగరాజన్ స్వామి" వారికి మద్దతు తెలిపారు.కొద్దిమంది పనిగట్టుకొని మరీ మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సంతాన ధర్మాన్ని విచ్ఛిన్నం చెయ్యాలని హిందూ ఆలయాలపై , సంతాన ధర్మంపై నోటికి వచ్చినట్లు మాట్లాడటం హిందూదేవాలయాలపై దాడులు చెయ్యడం,అర్చకులపై దాడి చెయ్యడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారు.ఇటువంటి సంఘ విద్రోహులకు బుద్ధి చెప్పాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేసి ఇటువంటి సంఘవ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చట్టాలను అమలు చేసి శిక్షించినప్పుడే హిందూ ధర్మం,గుళ్ళుగోపురాలు , అర్చకులు పరిరక్షించబడతాయి.అంటూ ఆలయ అర్చకులు, మాజీ శాసన సభ్యులు మిట్టా పార్థసారథి హిందూ ధార్మిక సంస్థలు ఈ దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఎఐతో నూతన ఆవిష్కరణలు : ప్రధాని మోడీ




పారిస్: నూతన ఆవిష్కరణలకు కృత్రిమ మేధస్సు (ఎఐ) సహాయపడుతుందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. లక్షలాది మంది జీవితాలను మార్చడానికి ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయంతో పాటు మరెన్నో రంగాల్లో ఎఐని అనుసంధానించాలని అన్నారు. ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని .. పారిస్ వేదికగా జరిగిన ఎఐ యాక్షన్ కమిటీ సమావేశానికి సహ అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల కోసం ప్రయాణం సులభతరం చేయడం, వేగవంతమైన ప్రపంచాన్ని రూపొందించడంలో ఎఐ సహాయపడుతుందని అన్నారు. సాంకేతికత ప్రభావవంతంగా, మానవాళికి ఉపయోగకరంగా ఉండాలంటే.. అది స్థానిక వ్యవస్థల్లో భాగం కావాలని అన్నారు. ఎఐతో ఉద్యోగాలు కోల్పోతామనే భావన సరికాదని, సాంకేతికత కారణంగా శ్రామిక శక్తి కనుమరుగైపోదని చరిత్ర చెబుతోందని అన్నారు. కాలంతో పాటు ఉద్యోగాల స్వభావం మారుతుందని , కొత్త తరహా ఉద్యోగాలను సృష్టిస్తుందని అన్నారు. ఈ ఆందోళనను పరిష్కరించేదుకు.. ఎఐ ఆధారిత భవిష్యత్తు కోసం ప్రజల్లో నైపుణ్యం పెంచేలా, సాంకేతికతను అందిపుచ్చుకునేలా ప్రోత్సహించాలని, ఆ దిశగా పెట్టుబడులు పెట్టాలని అన్నారు. భారత్ 140 కోట్ల కంటే ఎక్కువ మందికి తక్కువ ఖర్చుతో సాంకేతికతను అందిస్తోందని అన్నారు. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో దేశంలో మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తుందని అన్నారు.

## మూకదాడి కేసులన్నింటినీ ఢిల్లీ నుండి విచారించలేం



న్యూఢిల్లీ : దేశంలోని వివిధ రాష్ట్రాలు- వివిధ ప్రాంతాల్లోని మూకదాడులు, హింసాత్మక కేసుల విచారణను ఢిల్లీ నుండి నిర్వహించలేమని సుప్రీంకోర్టు మంగళవారం పేర్కొంది. విద్వేషపూరిత నేరాలు, మత హింసను నిరోధించడానికి న్యాయబద్ధంగా దర్యాప్తు చేయాలన్న సుప్రీంకోర్టు 2018 తీర్పులో ఇచ్చిన ఆదేశాలను అనుసరించి.. స్థానిక కోర్టులు, రాష్ట్ర అధికారులను ఆశ్రయించాల్సిందిగా బాధితులకు సూచించింది. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బి.ఆర్.గవై నేతృత్వంలోని ధర్మాసనం నేడు విచారణ చేపట్టింది. మూకదాడుల బాధితులకు 'ఒకేవిధమైన' పరిహారం చెల్లించాలన్న అభ్యర్థనను ధర్మాసనం తోసిపుచ్చింది. "బాధితులు కేసు - కేసుకి భిన్నంగా ఉంటారు. కొంతమందికి తీవ్రమైన గాయాలు కావచ్చు, మరికొంతమందికి అంత బాధాకరంగా ఉండకపోవచ్చు. ఒకేవిధమైన పరిహారం ఇవ్వాలని ఆదేశించడంతో బాధితులకు అన్యాయం జరుగుతుంది. గాయాల తీవ్రతను అనుసరించి ఆయా రాష్ట్రాలు నష్టపరిహారాన్ని నిర్ణయించాలి" అని జస్టిస్ గవై ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.


## పార్లమెంటులో 6 కొత్త భాషలకు అనువాద సేవల విస్తరణ

### లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటన



న్యూఢిల్లీ : బోడో, డోగ్రీ, మైథిలి, మణిపురి, ఉర్దూ, సంస్కృతంతో సహా ఆరు కొత్త భాషలకు అనువాద సేవలను పొడిగిస్తున్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మంగళవారం ప్రకటించారు. ప్రస్తుతం హిందీ, ఇంగ్లీషుతోపాటు అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు వంటి ఈ పది భాషల్లో అనువాద సేవలు పార్లమెంటులో అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటుగా తాజాగా మరో కొత్త ఆరు భాషలు బోడో, డోగ్రీ, మైథిలీ, మణిపురి, ఉర్దూ, సంస్కృతంలను అనువాద సేవల్లోకి చేర్చినట్లు ఆయన పేర్కొన్నారు. మానవ వనరులు అందుబాటులోకి వచ్చినందున అదనంగా 16 భాషలను ఏకకాలంలో అనువాదాలను అందించడానికి తాము ప్రయత్నిస్తున్నామని స్పీకర్ ఈ సందర్భంగా చెప్పారు. కాగా, 'భారత పార్లమెంట్ వ్యవస్థ అనేది ప్రజాస్వామ్యం ఆధారంగా ఉంటుంది. అందువల్ల చాలా భాషలలో అనువాదాలను అందించే అవకాశం ఉంది. భారతదేశంలో 22 భాషల్లో ఈ ప్రయత్నం చేస్తున్నామని నేను ప్రపంచస్థాయి వేదికలపై మాట్లాడినప్పుడు అందరూ నన్ను ప్రశంసించారు. అధికారికంగా గుర్తింపు పొందిన 22 భాషల ఉనికిని కాపాడడమే లక్ష్యంగా పెట్టుకున్నామని' స్పీకర్ చెప్పారు. అయితే స్పీకర్ ప్రకటనపై డిఎంకె ఎంపి దయానిధి మారన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. '2011 సర్వే ప్రకారం దేశవ్యాప్తంగా కేవలం 73 వేల మందే సంస్కృతం మాట్లాడుతున్నారు. మీ ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాల వల్ల పన్ను చెల్లింపుదారుల సొమ్మును ఎందుకు వృథా చేస్తారు?' అని మారన్ వాదించారు. మారన్ వ్యాఖ్యలపై లోక్‌సభ స్పీకర్ స్పందించారు. మీరు ఏ దేశంలో నివశిస్తున్నారు అని దయానిధి మారన్‌ను తిరిగి స్పీకర్ ప్రశ్నించారు. ఇది భారతదేశం. ఈ దేశం మూల భాష సంస్కృతం. అందుకే మేము సంస్కృతం మాత్రమే కాకుండా 22 భాషలను ప్రస్తావించాము. ఇన్ని భాషలతో కాకుండా.. మీకు కేవలం సంస్కృతంతోనే ఎందుకు సమస్య వచ్చింది? అని స్పీకర్ మారన్‌ని ప్రశ్నించారు.

## ట్రంప్ ఉత్తర్వులపై శరణార్థి సంస్థల దావా





సీటెల్ : శరణార్థులకు సాయాన్ని నిలిపివేస్తూ ట్రంప్ ఇచ్చిన ఉత్తర్వులపై పలు శరణార్థుల సహాయ సంస్థలు కోర్టులో దావా వేశాయి. ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వులు చట్ట విరుద్ధమని ప్రకటించాలని సీటెల్‌లోని అమెరికా డిస్ట్రిక్ట్ కోర్టులో దాఖలు చేసిన వ్యాజ్యం పేర్కొంది. ఈ ఉత్తర్వులను నిలిపివేయాలని, శరణార్థులకు అందించే సాయాన్ని పునరుద్ధరించాలని కోర్టును కోరింది. కాంగ్రెస్ అనుమతి లేకుండా ట్రంప్ ఉత్తర్వులను జారీ చేయలేరని అంతర్జాతీయ శరణార్థుల సహాయ ప్రాజెక్ట్ న్యాయవాది మెలిస్సా కినీ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. "శరణార్థులను రక్షించడంలో అమెరికా నైతిక మరియు చట్టపరమైన బాధ్యతను కలిగి ఉంది. ఈ చట్టవిరుద్ధమైన ఉత్తర్వులు ఎక్కువకాలం కొనసాగితే పరిణామాలు మరింత భయంకరంగా ఉంటాయి" అని ఆ ప్రకటన పేర్కొంది. అంతర్జాతీయ శరణార్థుల సహాయ ప్రాజెక్టులో భాగమైన చర్చ్ వరల్డ్ సర్వీస్, యూదు శరణార్థుల పునరావాస సంస్థ హెచ్‌ఐఎస్, లూథరన్ కమ్యూనిటీ సర్వీసెస్ నార్త్ వెస్ట్ మరియు శరణార్థులతో పాటు వ్యక్తులు ఈ పిటిషన్‌ను దాఖలు చేశాయి. అమెరికా, విదేశాలలో ఉన్న శరణార్థులకు క్లిష్టమైన సేవలను అందించే ఈ సంస్థలు ట్రంప్ ఆదేశంతో తీవ్రంగా నిరోధించబడ్డాయని పిటిషన్ పేర్కొంది. అమెరికా వచ్చే శరణార్థులపై ఇది ఇప్పటికే తీవ్ర ప్రభావం చూపిందని తెలిపింది.

## అసమానతల అంతు చూస్తారా

### ద్రవాలు, వాయువుల్లో అసమతుల్యత వంటి హఠాత్పరిణామాలపై మరింత లోతైన అధ్యయనం

### తొలిసారిగా క్వాంటమ్ కంప్యూటింగ్ విధానంతో టర్బులెన్స్ గుట్టు విప్పే సాహసం చేస్తున్న శాస్త్రవేత్తలు

విశ్వంలో ఇప్పటికీ ఎన్నో రహస్యాలు. శతాబ్దాల కాలంలో భిన్న దేశాల విభిన్న రంగాల దిగ్గజ శాస్త్రవేత్తలు ఇప్పటికి ఎన్నో సిద్ధాంతాలను రూపొందించారు. న్యూటన్ సిద్ధాంతాలు, ఐన్‌స్టీన్ సిద్ధాంతాలు ఇలా భౌతిక, రసాయన శాస్త్రాలు, గతిశక్తి, స్థితిశక్తి ఇలా ఎన్నో రకాల అంశాలకు సంబంధించి ఎన్నో పరిశోధనలు నేటి ఆధునిక ప్రపంచ అవసరాలను తీరుస్తున్నాయి. అయితే ఇప్పటికీ భౌతిక, రసాయన, ఇంజనీరింగ్ శాస్త్రవేత్తలకు కొరుకుడుపడని టర్బులెన్స్ దృగ్విషయం అన్ని రంగాలకు పెద్ద సమస్యగా మారింది. ద్రవ ప్రవాహాల్లో హఠాత్తుగా సంభవించే అసాధారణ హెచ్చుతగ్గులు, సముద్రజలాల కదలికల్లో అనూహ్య మార్పులు, రసాయనాల్లో ఊహించని ప్రతిచర్యలు, రక్తప్రవాహాల్లో హెచ్చుతగ్గులు వంటివి ఎందుకు సంభవిస్తాయో ఇప్పటికీ ఎవరికీ తెలీదు. టర్బులెన్స్ సమస్య చాలా రంగాలకు పెద్ద గుదిబండగా తయారైంది. గాల్లో ఎగిరే విమానాలు ఒక్కసారిగా టర్బులెన్స్‌కు గురై హఠాత్తుగా కిందకు పడిపోవడమో ఒక్కసారిగా బ్యాలెన్స్ తప్పడమో జరుగుతున్నాయి. వెదర్ శాటిలైట్లతో ఖచ్చితత్వంతో వాతావరణ పరిస్థితులపై ప్రభుత్వాలను వాతావరణ కేంద్రాలు హెచ్చరిస్తున్నా ఇప్పటికీ కొన్ని చోట్ల ఊహించని తుపాన్లు అప్పటికప్పుడు ఏర్పడి భారీ ఆస్తి, ప్రాణ నష్టానికి కారణమవుతున్నాయి. సువిశాల విశ్వంలో నక్షత్రాల్లోని అయనీకరణ చెందిన అత్యంత వేడి వాయువుల్లో హఠాత్తుగా ఎందుకు మార్పులు జరుగుతున్నాయో ఖగోళ శాస్త్రవేత్తలు కూడా చెప్పలేకపోతున్నారు. మానవ కణంలో అణువుల మధ్య బంధంలోనూ హఠాత్తుగా మార్పులను చూస్తున్నాం. చివరకు కృత్రిమ గుండె పనితీరును రక్తప్రవాహంలోని టర్బులెన్స్ ప్రభావితం చేస్తూ అత్యంత సమర్థవంతమైన ఆర్టిఫీషియల్ హార్ట్ ఆవిష్కరణ అవసరమని గుర్తుచేస్తోంది. ఇలాంటి దృగ్విషయాలకు ఏకైక కారణమైన టర్బులెన్స్‌పై మరింత అవగాహనే లక్ష్యంగా శాస్త్రవేత్తలు నడుం బిగించారు. ఈ టర్బులెన్స్‌పై స్పష్టమైన అవగాహన ఉంటే సైన్స్, ఇంజనీరింగ్ పరిశ్రమల్లో మరింత మెరుగైన డిజైన్‌తో విమానాలు, కార్లు, ప్రొపెల్లర్లు, కృత్రిమ గుండెలు తయారుచేయడానికి, అత్యంత ఖచ్చితత్వంతో వర్షాలు, వాతావరణం, పర్యావరణ సంబంధ హెచ్చరికలు చేయడానికి వీలు చిక్కుతుంది.




### వేగంగా చర్యలు జరిపి..

ప్రపంచంలో ఎక్కడ ఏ ద్రవాల్లో ఈ టర్బులెన్స్ తలెత్తుతుందో తెల్సుకోవాలంటే ఆ ద్రవాల పనితీరు, కదలికలపై నిరంతర నిఘా అవసరం. వాటి చర్యను వేగవంతం చేస్తేనే టర్బులెన్స్ ఎప్పుడెప్పుడు వస్తుందో గుర్తించగలం. అందుకోసం ద్రవాల్లో రెండు సార్లు టర్బులెన్స్ సంభవిస్తే ఈ రెండు టర్బులెన్స్ మధ్య కాలంలో జరిగే మార్పులను అత్యంత ఖచ్చితత్వంతో రికార్డ్ చేయాల్సి ఉంటుంది. ఇంతకాలం సంప్రదాయక పద్ధతిలో మాత్రమే డేటాను రికార్డ్‌చేసేవాళ్లు. ఇకపై తొలిసారిగా అత్యంత అధునాతన క్వాంటమ్ కంప్యూటర్స్ విధానంలో అత్యంత శక్తివంతమైన సూపర్ కంప్యూటర్లలో ఈ డేటాను నమోదుచేసి విశ్లేషించనున్నారు. దీంతో సెకన్ కంటే కొన్ని కోట్ల రెట్లు తక్కువ కాలంలోనూ జరిగే మార్పులను నమోదు చేసి విశ్లేషించడం సాధ్యమవుతుంది. సంబంధిత పరిశోధన వివరాలు జనవరి 29వ తేదీన ప్రఖ్యాత సైన్స్ అడ్వాన్సెస్ జర్నల్, ఫిజికల్ రివ్యూ రీసెర్చ్ జర్నల్‌లలో ప్రచురితమయ్యాయి. "సంప్రదాయక విధానాల్లో ప్రయోగాలు చేస్తే ఎప్పుడూ ఒక్కటే ఫలితం వస్తోంది. ఈసారి సంభావ్యత సిద్ధాంతాన్ని ఈ క్వాంటమ్ కంప్యూటింగ్ అల్గారిథమ్‌ను వాడి మరింత మెరుగైన ఫలితాలను రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నాం. రెండు విభిన్న రసాయన మిశ్రమాలను సిములేట్ చేసి వాటిల్లో సంభవించే టర్బులెన్స్‌లను నమోదుచేయదలిచాం. సాధారణ కంప్యూటర్స్‌లో 0, 1 అనే బిట్స్ మాత్రమే వాడతారు. క్వాంటమ్ కంప్యూటింగ్‌లో క్వాంటమ్ బిట్(క్యాబిట్స్) వాడతాం. దీంతో ఒకేసారి ఒకేసమయంలో వేర్వేరు చోట్ల జరిగే మార్పులను క్యాబిట్స్ నమోదుచేస్తాయి"అని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో భౌతిక శాస్త్రవేత్త నిక్ గోరియనోవ్ చెప్పారు. కొత్త విధానంతో కంప్యూటేషన్ అత్యంత వేగవంతంగా జరుగుతుంది. ఇది మా పరిశోధనకు ఎంతో దోహదపడుతుంది"అని ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయంలో పోస్ట్ డాక్టోరల్ పరిశోధకుడు జేమ్స్ బీటెల్ చెప్పారు.

## రాష్ట్రపతి భవన్‌కు పెళ్లి కళ

### 12న రాష్ట్రపతి ముర్ము పీఎస్‌వో పూనమ్ గుప్తా వివాహం

### తొలిసారి వివాహానికి అనుమతి ఇచ్చిన రాష్ట్రపతి ముర్ము

### ముస్తాబైన భవన సముదాయం, భారీగా భద్రతా ఏర్పాట్లు

న్యూఢిల్లీ: చరిత్రలోనే మొట్టమొదటి సారిగా రాష్ట్రపతి భవన్‌లో పెళ్లి వేడుక జరగనుంది. ఈ నెల 12న జరిగే ఈ వేడుక కోసం యంత్రాంగం రాష్ట్రపతి భవన్‌ను ముస్తాబు చేసింది. భారీగా భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఇంతకీ పెళ్లెవరిది? అని కదా మీ సందేహం! రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కుటుంబసభ్యులదీ, సంబంధీకులదీ మాత్రం కాదు! రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వ్యక్తిగత భద్రతా అధికారి(పీఎస్‌వో) పూనమ్ గుప్తా పెళ్లి. పూనమ్ వినతి మేరకు ఈ వేడుకకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అనుమతినిచ్చారు. జమ్మూకశ్మీర్‌కు చెందిన సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అవ్‌నీశ్ కుమార్, పూనమ్ గుప్తా ఓ ఇంటి వారు కానున్నారు. రాష్ట్రపతి ముర్ము సారథ్యంలో అంగరంగ వైభవంగా జరిగే ఈ కార్యక్రమానికి హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ తదితర ప్రముఖులు హాజరుకానున్నారు.

### జీవితాంతం గుర్తుండిపోయే కానుక

మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌కు చెందిన పూనమ్‌గుప్తా 2018 యూపీఎస్సీ సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్(సీఆర్‌ఎఫ్) విభాగంలో 81వ ర్యాంకు సాధించారు. సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్‌గా బిహార్‌లోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతంలో పని చేశారు. ఆ తర్వాత ఆమె రాష్ట్రపతి పీఎస్‌ఓగా నియమితులయ్యారు. జమ్మూకశ్మీర్‌లో సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్‌గా ఉన్న అవ్‌నీశ్ కుమార్‌తో ఈమె వివాహం నిశ్చయమైంది. కుటుంబ సభ్యులు మధ్యప్రదేశ్ లేదా కశ్మీర్‌లో వివాహం చేయాలని యోచిస్తుండగా కాబోయే వధువు పూనమ్ మాత్రం సరికొత్తగా ఆలోచించారు. 'మీకు పీఎస్‌ఓగా పనిచేయడం నాకెంతో ఆనందంగా ఉంది. దీనిని నేను ఒక బాధ్యతగా స్వీకరిస్తున్నాను. నాకు వివాహం నిశ్చయమైంది. రాష్ట్రపతి భవన్‌లో పెళ్లి చేసుకోవాలనేది నా చిరకాల కోరిక. నా కోరికను మీరు తీరుస్తారని ప్రార్థిస్తున్నాను'అంటూ రెండు నెలల క్రితం రాష్ట్రపతికి లేఖ రాశారు. ఈ లేఖపై రాష్ట్రపతి ముర్ము సానుకూలంగా స్పందించారు. 'డియర్, పూనమ్ గుప్తా(పీఎస్‌వో) మీకు వివాహ శుభాకాంక్షలు.






విధుల్లో మీరు కనబరుస్తున్న శ్రద్ధ, బాధ్యత నాకెంతో నచ్చాయి. మీ వివాహ వేడుకను రాష్ట్రపతి భవన్‌లో జరిపేందుకు అనుమతి ఇస్తున్నాను'అంటూ బదులిచ్చారు. దీంతో పూనమ్‌గుప్తాకు రాష్ట్రపతి జీవితాంతం గుర్తుండిపోయే కానుకను ఇచ్చారంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

### ముస్తాబవుతున్న రాష్ట్రపతి కార్యాలయం

పూనమ్ అవ్‌నీశ్‌ల పెళ్లి వేడుకకు రాష్ట్రపతి కార్యాలయంలోని మదర్ థెరిస్సా క్రౌన్‌కాంప్లెక్స్ సిద్ధమైంది. భారతీయ, సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా వేదికను అలంకరించారు. వేడుక అతి కొద్ది మంది సమక్షంలో జరగనుంది. వధూవరుల కుటుంబ సభ్యులు వంద మంది, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, సీఆర్‌పీఎఫ్ డీజీ, ఢిల్లీ పోలీస్ ఉన్నత అధికారులు హాజరు కానున్నట్లు తెలిసింది.

### చారిత్రక కట్టడం

రెండు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న రాష్ట్రపతి భవన్ చరిత్రల సమ్మేళనంతో కూడిన ఓ కళాఖండమే. మొత్తం నాలుగు అంతస్తుల్లో 340 గదులు ఉంటాయి. గదులు, కారిడార్లు, కోర్టులు, గ్యాలరీలు, సెలూన్లు, వంటశాలలు, ప్రింటింగ్ ప్రెస్, థియేటర్‌లు... ఇలా వీటన్నింటినీ కాలినడకన తిరుగుతూ చూడాలంటే కనీసం మూడు గంటల సమయం పడుతుంది. ఇటలీలోని క్విరినల్ ప్యాలస్ తర్వాత ప్రపంచంలో రెండో అతిపెద్ద దేశాధినేత భవనంగా రాష్ట్రపతి భవనం నిలుస్తుంది. ప్రఖాత్య అమృత ఉద్యాన్, ఒక మ్యూజియం, గణతంత్ర, అశోక మండపాలు, రాగి ముఖం గల గోపురాలు ఉన్నాయి. ఈ భవన్‌లో మొట్టమొదటిగా 1948లో స్వతంత్ర భారతదేశపు మొదటి గవర్నర్ జనరల్ సి.రాజగోపాలాచారి నివసించారు. రాష్ట్రపతి భవన్‌లో నివసించిన మొదటి భారతీయుడిగా చరిత్రలో నిలిచారు.

## టెక్నాలజీ ఊబిలో భారతీయులు

### 3 శాతం మంది మాత్రమే టెక్నాలజీని ఆదుపాజ్ఞల్లో పెట్టుకున్నారు


### దీంతో మానసిక సమస్యల వలయంలో చిక్కుకుంటున్న వైనం

### సర్వేలో వెల్లడైన విస్మయకర విషయాలు

భారతీయులు ఉదయం లేచించి మొదలు రాత్రి పడుకునేదాకా ఎలక్ట్రానిక్ డివైజ్‌లతో గడుపుతున్నారు. డెస్క్ టాప్‌తో మమేకమవుతారు. డెస్క్ టాప్ నుంచి తల పక్కకు తిప్పితే నేరుగా ల్యాప్‌టాప్‌లో తలదూర్చేస్తారు. ఒకవేళ ల్యాప్‌టాప్ పక్కనబెడితే స్మార్ట్‌ఫోన్ లేదంటే ట్యాబ్ లేదంటే ఇంకో డివైజ్‌కు దాసోహం అవుతున్నారు. దీంతో ఎన్నో సమస్యలు. తక్కువ నిజాలు, ఎక్కువ అబద్ధాలతో కూడిన సమాచారాన్ని మాత్రమే నమ్మడం, సోషల్‌మీడియా లో ప్రతికూల వార్తలనే ఎక్కువగా ఫాలో అవడం, ఫోన్ రింగ్ కాకపోయినా వచ్చినట్లు, మెసేజ్ రాకపోయినా వచ్చినట్లు భావించడం, అతి డివైజ్‌ల వాడకంతో సాధారణ విషయగ్రహణ సామర్థ్యం సన్నగిల్లడం, ఒంటరిగా ఉంటేనే బాగుందని అనిపించడం, వెంటనే స్పందించే గుణం కోల్పోవడం, అతి ఉద్రేకం లేదంటే నిస్సత్తువ ఆవహించడం, ఏకాగ్రత లోపం.. ఇలా ఎన్నో సమస్యలకు ఎలక్ట్రానిక్ డివైజ్‌లు హేతువులుగా మారాయి. వాటి అదుపాజ్ఞల్లోకి వెళ్లకుండా వాటినే తమ అదుపాజ్ఞల్లో పెట్టుకున్న భారతీయులు కేవలం మూడు శాతమేనని తాజా సర్వే కుండబద్దలు కొట్టింది. దాదాపు 83,000 కౌన్సిలింగ్ సెషన్లు, 12,000 స్క్రీనింగ్‌లు, 42,0000 అంచనాలను పరిశీలించి చేసిన సర్వేలో ఇలాంటి ఎన్నో విస్మయకర అంశాలు వెలుగుచూశాయి. డిజిటల్ డివైజ్‌లతో సహవాసం చేస్తూ భారతీయులు ఏపాటి మానసిక ఆరోగ్యంతో ఉన్నారనే అంశాలతో వన్‌టూవన్‌హెల్ప్ అనే సంస్థ 'ది స్టేట్ ఆఫ్ ఎమోషనల్ వెల్‌బీయింగ్,2024'అనే సర్వే చేసి సంబంధిత నివేదికను వెల్లడించింది.

### సగం మంది డివైజ్‌లను వదల్లేక పోతున్నారు

సర్వేలో పాల్గొన్న వారిలో సగం మంది తమ ఎలక్ట్రానిక్ డివైజ్‌లను వదిలి ఉండలేకపోతున్నారు. మరో పది శాతం మందికి డిజిటల్ జీవితాన్ని ఎలా సమన్వయం చేసుకోవాలో తెలీక సతమతమవుతున్నారు. మానసిక ఆరోగ్యానికి సంబంధించి కౌన్సిలింగ్ తీసుకుంటున్న వారి సంఖ్య 15 శాతం పెరిగింది. ఆదుర్దా, కుంగుబాటు, పనిచేసే చోట ఒత్తిడి వంటి ప్రధాన కారణాలతో ప్రజలు మానసిక ఆరోగ్యం బాగు కోసం నిపుణులను సంప్రతించడం



పెరిగింది. వృత్తిసంబంధ అంశాల్లో సమస్యలను ఎదుర్కొంటున్న వారిలో 23 శాతం మంది తాము పనిచేసేచోట ప్రతికూల వాతావరణంలో పనిచేస్తున్నట్లు తేలింది. ఇది ఆరోగ్యవంతమైన పని వాతావరణం ఆవశ్యకతను గుర్తుచేస్తోంది.

### కౌన్సిలింగ్ కోసం పురుషుల్లో పెరిగిన ఆసక్తి

గతంలో ఏదైనా థెరపీ చేయించుకోవాలన్నా, మానసికంగా ఒక సాంత్వన కావాలంటే ఒకరి తోడు అవసరమని మహిళలు భావిస్తుంటారు. మగాడై ఉండి థెరపీ చేయించుకోవడమేంటనే ఆలోచనాధోరణి ఇన్నాళ్లూ పురుషుల్లో ఉండేది. ఇప్పుడు ఆ ధోరణిలో కాస్తంత మార్పు వచ్చింది. గతంతో పోలిస్తే 7 శాతం మంది ఎక్కువగా పురుషులు థెరపీలు సిద్ధపడుతున్నారు. ఆర్థికసంబంధ కన్సల్టేషన్లు పొందిన వారిలో 70 శాతం మంది పురుషులే ఉన్నాయి. ఇక మానవీయ సంబంధాలకు సంబంధించిన కౌన్సిలింగ్ సెషన్లలో 60 శాతం దాకా మహిళలే కనిపించారు.

### యువతలో పెరిగిన మానసిక సమస్యలు

ఉత్సాహంతో ఉరకలెత్తాల్సిన యువతలో నైరాశ్యం పెరుగుతోంది. 30 ఏళ్లలోపు వయసు యువతలో అత్యధికంగా ఆదుర్దా, కుంగుబాటు సమస్యలు ఎక్కువయ్యాయి. ఉద్యోగం మారాల్సి రావడం, జీవితభాగస్వామితో సత్సంబంధం కొనసాగించడం వంటి అంశాలకొచ్చేసరికి యువత ఆత్రుత, కుంగుబాటుకు గురవుతోంది. పాతికేళ్లలోపు యువతలో 92 శాతం మందిలో ఆత్రుత, 91% మందిలో కుంగుబాటు కనిపిస్తున్నాయి.

### ఆత్మహత్య భయాలూ ఎక్కువే

ఆత్మహత్య చేసుకోవాలని భావిస్తున్న వారి సంఖ్య గతంతో పోలిస్తే 22 శాతం పెరిగింది. తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నామని చెప్పిన వాళ్ల సంఖ్య 2023తో పోలిస్తే 17 శాతం పెరగడం ఆందోళనకరం. తమకు కౌన్సిలింగ్ అవసరమని భావిస్తున్న వారిలో సగం మంది ఇప్పటికే తీవ్రమైన భావోద్వేగ సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీంతో ఎక్కువ మందికి తక్షణం మానసిక సంబంధ తోడ్పాటు అవసరమని తెలుస్తోంది. మొత్తంగా చూస్తే భారతీయుల్లో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన బాగా పెరిగింది.

# గోదావరి జిల్లాలను బర్డ్‌ఫ్లూ వణికిస్తోంది

## కోవిడ్ పరిస్థితుల్ని బర్డ్ ఫ్లూ రెడ్ జోన్ ప్రాంతం తలపిస్తోంది



పశ్చిమగోదావరి : గోదావరి జిల్లాలను బర్డ్‌ఫ్లూ వణికిస్తోంది. కోవిడ్ పరిస్థితుల్ని బర్డ్ ఫ్లూ రెడ్ జోన్ ప్రాంతం తలపిస్తోంది. బర్డ్ ఫ్లూ సోకిన పౌల్ట్రీ ఫామ్ కిలోమీటర్ దూరం వరకు అధికారులు ఆంక్షలు విధిస్తున్నారు. తణుకు మండలం వేల్పూరు కృష్ణానందం పౌల్ట్రీ నుండి నమూనాలను పరీక్షించగా ఏవియన్ ఇన్ఫ్లుఎంజాగా నిర్ధారణైంది. దీంతో కాళ్ల మండలం పెద్ద అమీరం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ శాఖల అధికారులతో అత్యవసర సమావేశమయ్యారు. అనంతరం, వేల్పూరులోని కృష్ణానందం పౌల్ట్రీ ఫామ్ నుండి కిలోమీటర్ ప్రాంతాన్ని ఇన్ఫెక్షన్ జోన్‌గా విధించారు. ఇన్ఫెక్షన్ జోన్‌లోని కోళ్ల ఫారాలను మూడు నెలల పాటు మూసివేతకు ఆదేశాలు జారీ చేశారు. ఇన్ఫెక్షన్ జోన్ నుండి 1-10 కి.మీ. ప్రాంతాన్ని సర్వేలెన్స్ జోన్‌గా (అలర్ట్ జోన్) గుర్తించారు. అదే సమయంలో వ్యాధి సోకిన, హెచ్చరిక జోన్ (0-10 కి.మీ) లోపల, వెలుపల కోళ్లు, గుడ్ల రవాణా నిషేధం విధించారు. చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ఆ పరిధిలో అన్ని చికెన్,ఎగ్స్ దుకాణాలు మూసివేతకు ఆదేశాలు జారీ చేశారు. చనిపోయిన కోళ్ల తొలగింపు కార్యకలాపాలలో పాల్గొనేందుకు 20 రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు, బర్డ్‌ఫ్లూ వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. గద్వాల జిల్లా పుల్లూరు టోల్ ప్లాజా వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసింది. కోళ్లు, బాతులతో వస్తున్న లారీలను వెనక్కి పంపుతోంది.

# రీ సర్వే చేయాలంటే..

# కేటీఆర్, ఆయన కుటుంబం దరఖాస్తు చేసుకోవాలి



హైదరాబాద్ : సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కొండా సురేఖ కౌంటర్ ఇచ్చారు. రీ సర్వే చేయాలంటే.. కేటీఆర్, ఆయన కుటుంబం దరఖాస్తు చేసుకోవాలి. సర్వే అంటున్న కేటీఆర్.. చెల్లి కవితను చూసి నేర్చుకోవాలి. సర్వే, ప్రొఫార్మాలో ఎక్కడ తప్పులు జరిగాయో కేటీఆర్ చెప్పాలి. ఎమ్మెల్యేలలో అసంతృప్తి అనేది నాకు తెలీదు..నేను ఎవరిని ఎంకరేజ్ చేయడంలేదు. దేవాదాయ శాఖలో ఉద్యోగుల కొరత ఉంది.అడ్మినిస్ట్రేషన్‌కు ఇబ్బంది అవుతుంది. రెవెన్యూ నుంచి ఉద్యోగులను తీసుకోవడం ఇప్పుడు కొత్తేమీ కాదు. లీగల్ లిటికేషన్స్‌లో లేని వాటిని మొదటి దశలో సర్వే చేయాలని అదేశించాం. రాష్ట్రంలో ఎక్కడెక్కడ కుంభాభిషేకాలు చేయాలో లిస్ట్ సిద్ధం చేయాలని ఆదేశాలు ఇచ్చాం. కాళేశ్వరంలో కుంభాభిషేకం చేయక 42 ఏళ్లు అవుతుంది. ఫారెస్ట్‌లలో సర్వేయర్ల ప్రొటెక్షన్‌పై ఎలాంటి ఫిర్యాదులు లేవు. గత పదేళ్ళలో దేవాదాయ శాఖ భూములు కబ్జా అయ్యాయి. గత ప్రభుత్వంలో నాయకులే ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. ఈటెల రాజేందర్‌పై త్వరలోనే విచారణ జరుగుతుంది. బీసీ రిజర్వేషన్ల సర్వేతో మాకు పేరు వస్తుందనే విమర్శలు. బీసీ రిజర్వేషన్ల వ్యాల్యూ ఇప్పుడే అర్థం కాదు. ఉద్యోగాలు,ఇతర అంశాల్లో బీసీలకు న్యాయం జరుగుతుంది' అని హామీ ఇచ్చారు. ని

# 'గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం



హైదరాబాద్: ఎస్సీ వర్గీకరణబీ రిజర్వేషన్లలో కొన్ని లోపాలున్నాయన్నారు ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ. దీనిలో భాగంగానే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలతో సమావేశమైనట్లు మందకృష్ణ తెలిపారు. సీఎం రేవంత్‌తో సుదీర్ఘంగా చర్చించిన తర్వాత సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కలిసినట్లు మీడియాకు తెలిపారు.. 'గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతుంది. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీ లో తీర్మానం చేసిన సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు. వర్గీకరణను స్వాగతిస్తున్నాం...కానీ వర్గీకరణ, రిజర్వేషన్లలో కొన్ని లోపాలు ఉన్నాయి. వెనకబడిన కులాలను ఏ గ్రూప్ లో కలపాలి అనేదానిపై సీఎం రేవంత్‌తో చర్చించాం. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను ఏ,బీ,సీలుగా వర్గీకరణ చేసింది. దీనివల్ల కొన్ని కులాలకు అన్యాయం జరుగుతోంది. ఎస్సీలలో అత్యధికంగా మాదిగలు ఉన్నారు.ఎస్సీ వర్గీకరణలో ప్రభుత్వం ఆమోదించిన నివేదికలో లోపాలను సవరించి అన్ని కులాలకు న్యాయం చేయాలని కోరుతున్నాం.కొన్ని కులాలు జనాభా లేక పోయినా వారిని మొదటి గ్రూప్‌లో ఒక శాతం రిజర్వేషన్ల ఇచ్చారు. వెనకబడిన మాదిగ కులానికి రిజర్వేషన్లు అన్యాయం జరిగింది. ఎక్కువ జనాభా ఉన్న నేతకానీలను మాలలు ఉన్న సి గ్రూప్ లో వేయడంతో వారికి అన్యాయం జరిగే ప్రమాదం ఉంది. రాష్ట్రంలో ఎక్కువ జనాభా ఉన్న మాదిగలే మాలలతోని తట్టుకోలేక పోయారు. ఎక్కువ జనాభా ఉన్న బేడ బుడగ జంగాలను అత్యధికంగా వెనుకబడిన 'ఏ' గ్రూపులో వేశారు. అధిక జనాభా ఉన్న మాదిగలకు గ్రూప్ %దీ% లో 9 శాతం రిజర్వేషన్ల ఇచ్చారు. దాన్ని 11 శాతానికి పెంచాలని సీఎంను కోరాం. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన మాలలకు జనాభా నిష్పత్తి కంటే ఎక్కువ శాతం రిజర్వేషన్ కేటాయించారు.గతంలో బి అండ్ సి గ్రూప్ లో ఉన్న మన్నే కొలుపులవాండ్లు పంబాడ, పంబాల, పంపండ కులాలను గ్రూప్ సి లో ఉంచాలి.ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీకి విజ్ఞప్తులు చెప్పాం. ఎస్సీ వర్గీకరణలో అన్ని కులాలకు న్యాయం జరగాలన్నదే మా లక్ష్యం.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కూడా కలుస్తాం' అని మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు.ు

# రాహుల్ గాంధీ వరంగల్ పర్యటన రద్దు



వరంగల్: రాహుల్ గాంధీ వరంగల్ పర్యటన రద్దు అయ్యింది. ఛత్తీస్‌గఢ్ మావోయిస్టుల ఎన్‌కౌంటర్ నేపథ్యంలో భద్రతా పరమైన ఇబ్బందులు కారణంగా రాహుల్ పర్యటన రద్దు అయినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా, షెడ్యూల్ ప్రకారం ఇవాళ సాయంత్రం 5.30 గంటలకు రాహుల్ శంషాబాద్ చేరుకుని అక్కడ నుంచి చాపర్‌లో వరంగల్ చేరుకోవాల్సి ఉంది. వరంగల్ సుప్రభా హోటల్‌లో కాసేపు విశ్రాంతి తీసుకుని 7:30కి వరంగల్ నుంచి రైలులో చెన్నై వెళ్లాల్సి ఉంది. బీసీ కుల గణన అంశంలో ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోందని ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో.. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ అంశంపై ప్రజల స్పందనను రాహుల్ తెలుసుకోవడంతో పాటు, రైల్వే ప్రైవేటీకరణ అంశంపై రైలు ప్రయాణికుల నుంచి అభిప్రాయాలను సేకరించాల్సి ఉంది.. అయితే, భద్రతపరమైన ఇబ్బందులు కారణంగా చివరి క్షణంలో పర్యటన రద్దు అయ్యింది.

# 'తెలివి' తెల్లారకూడదు!




'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్'- పొడి అక్షరాలలో 'ఏఐ' - ఇంతింతై వటుడింయె అన్నట్టుగా రోజు రోజుకూ విశ్వరూపాన్ని సంతరించుకుంటోంది. 'కృత్రిమ మేధ'గా మనం అనువదించుకుంటున్న ఆ మాట చూస్తుండగానే మన నిత్య వ్యవహారంలో భాగమైపోతోంది. అమెరికా అభివృద్ధి చేసిన 'చాట్ జీపీటీ' అనే ఏఐ లాంగ్వేజ్ నమూనాకు పోటీగా చైనా అభివృద్ధి చేసిన 'డీప్ సీక్' కొన్ని రోజులుగా చర్చనీయమవుతోంది. చాట్ జీపీటీ కన్నా ఇది మెరుగైన సాంకేతికత అనీ, ఏఐ రంగంలో చైనా పురోగమనాన్ని ఇది చాటి చెబుతోందనీ అంటున్నారు. ఇప్పటికే ఏఐ రంగంలో అమెరికా ప్రథమ స్థానంలో ఉండగాబీ చైనా, బ్రిటన్ రెండు, మూడు స్థానాలలో ఉన్నాయని సమాచారం. కృత్రిమమేధా రంగంలో ముందున్నవారే ప్రపంచాన్ని ఏలగలరని ఇటీవల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చేసిన వ్యాఖ్య, ఈ సాంకేతికాద్భుతం ప్రపంచాన్ని ఏ స్థాయిలో ప్రభావితం చేయబోతోందో స్పష్టం చేస్తోంది. ఇంతటి కీలకరంగంలో మనదేశం ఏ స్థానంలో ఉందన్న ప్రశ్న తలెత్తడం సహజమే. మరీ వెనకబడి లేము కానీ, చైనా మొదలైన దేశాలతో పోల్చితే వెళ్లవలసినంత ముందుకూ వెళ్లలేదనే మాట వినిపిస్తోంది. ఇప్పటికైనా వేగాన్ని పెంచుకుని పోటాపోటీగా మన ఉనికిని స్థాపించుకోగల సత్తా మనకుందన్న భావన వ్యక్తమవుతోంది. అదలా ఉంచితే, ఏఐ సాంకేతికత సృష్టించే అద్భుతాలను సామాజిక మాధ్యమాల తెరపై ఇప్ప టికే చూస్తున్నాం. ఇటీవలి కుంభమేళాలో కొందరు విదేశీ ప్రముఖులు కాషాయవస్త్రాలు ధరించి పవిత్ర స్నానాలు చేసినట్టు చూపే చిత్రాలు సామాజిక మాధ్యమాలలో ప్రత్యక్షమయ్యాయి. అవి ఏఐ సాంకేతికతతో సృష్టించినవని చెప్పకపోతే నిజమని నమ్మేసే ప్రమాదం ఉండనే ఉంటుంది. ఇలాగే, తను కుంభమేళాలో స్నానం చేస్తున్నట్టు చూపించే ఏఐ చిత్రం ఒకటి చక్కర్లు కొడుతుండటం గమనించి ప్రముఖ సినీనటుడు ప్రకాశ్ రాజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికే రకరకాల మాధ్యమాలలో హోరెత్తుతున్న నకిలీ సమాచారానికి తోడు ఇప్పుడు నకిలీ చిత్రాలు కూడా అడుగు పెట్టాయనీ, వీటికి వ్యతిరేకంగా తన వంతు పోరాటంగా పోలీసులకు ఫిర్యాదు చేశాననీ ఆయన చెప్పుకొచ్చారు. నిక్కమైన సమాచారానికి నకిలీ వార్తల బెడద విడుపులేని రాహుగ్రహణంగా మారిన మాట నిజం. మంచి, చెడులు రెంటికీ పనికొచ్చే రెండంచుల కత్తి లాంటి సాంకేతిక సాధనాల జాబితాలో ఏఐ కూడా ఇలా చేరిపోతోంది. ఈ ప్రమాదానికి అడ్డుకట్ట వేయడం, ఏఐలో పురోగతిని సాధించడాన్ని మించిన సవాలు కాబోతోంది. ఇంకోవైపు, ఆకాశమే హద్దుగా ఏఐ సాంకేతికత సాధించగల అద్భుతాలను ఊహించుకున్న కొద్దీ, అది అచ్చంగా మాయల ఫకీరు చేతిలోని మంత్రదండాన్ని గుర్తుచేస్తుంది. తలకాయలను, వేషభాషలను మార్చడమే కాదుబీ స్త్రీ, పురుషుల రూపాలను కూడా అది తారుమారు చేయగలదు. ఆ విధంగా మంత్రాలూ, మహిమలతో నిండిన పౌరాణిక మాయాప్రపంచాన్ని కొత్తరూపంలో కళ్ళముందు ఆవిష్కరించగలదు. ఉదాహరణకు రామాయణంలోనే చూడండి, యుద్ధరంగంలో రాముని ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడానికి ఇంద్రజిత్తు ఒక మాయాసీతను సృష్టించి తన రథం మీద యుద్ధభూమికి తీసుకొచ్చి అందరూ చూస్తుండగా ఆమెను నరికి చంపుతాడు. రాముడంతటివాడు కూడా ఆమెను నిజ సీత అనుకుని దుఃఖంతో మూర్ఛపోతాడు. వినాయకుడికి ఏనుగు తలను, మరో పౌరాణిక పాత్రకు గుర్రం తలను అతికించడమూ పురాణాలలో కనిపిస్తాయి. ఒక రాకుమారుడు వేటకెళ్లి ఓ వనంలోకి ప్రవేశించగానే స్త్రీగా మారిపోయినట్టు చెప్పే కథ ఒకటి మహాభారతంలో ఉంది. అభిమన్యుని వధకు కారణమైన సైంధవుని సూర్యాస్తమయంలోగా చంపి తీరుతానన్న అర్జునుని ప్రతిజ్ఞను నిజం చేయడానికి కృష్ణుడు కృత్రిమ సూర్యాస్తమయాన్ని సృష్టి స్తాడు. ఏఐ సాంకేతికత ఇటువంటి అనేకానేక ఉదంతాలను తలపించి మరిపించే ఒక సరికొత్త మాంత్రిక ప్రపంచాన్ని సృష్టించి ఏది నిజమో, ఏది అబద్ధమో పోల్చుకోలేని ద్వైదీస్థితిలో మనిషిని నిలబెట్టే అవకాశం పుష్కలంగా ఉంది. మనిషి సృష్టించిన సాంకేతికత తిరిగి ఆ మనిషినే పునఃసృష్టి చేయడం మానవ చరిత్ర పొడవునా జరుగుతూ వచ్చింది. రాతియుగంలో మనిషి కనిపెట్టిన శిలాసాధనాలే అన్నసంపాదనలో కొత్త మార్గాలు తెరచి భద్రమైన మనుగడ దిశగా అతణ్ణి ముందడుగు వేయించాయి. అతను కనిపెట్టిన ధనుర్బాణాలే ఆ అడుగుకు మరో పదడుగులు జమచేశాయి. ఆ తర్వాత అతనే కనిపెట్టి విడిచిపెట్టిన చక్రం వందల వేల సంవత్సరాలలో వేనవేల రూపాల్లోకి మారి, అతణ్ణి కూడా మార్చి ప్రపంచ యాత్ర చేయిస్తూ అప్రతిహతంగా తిరుగుతూనే ఉంది. ఆహార సేకరణ, పెరటి సాగు దశలను దాటి మనిషి సృష్టించిన వ్యవసాయ సాంకేతిక జ్ఞానమే, తిరిగి అతడికి నాగరికుడిగా కొత్త అవతారాన్ని సంతరించి సరికొత్త యుగావిష్కరణ వైపు నడిపించింది. ఇంతకీ చెప్పొచ్చేదేమిటంటే, మనిషి తను సృష్టించిన సాంకేతికతను తన అదుపులో ఉంచుకున్నప్పుడే అది ఉపయుక్తంగా మారి అతని మనుగడను ఎవరెస్టు ఎత్తుకు తీసుకెడుతుందిబీ కళ్లేలు వదిలేస్తే సమస్యలు, సంక్షోభాల లోయల్లోకి పడదోస్తుంది. ఏఐ లాంటి ఎంతటి అత్యాధునిక సాంకేతికత అయినా ఇందుకు మినహాయింపు కాదు. మనిషి సృష్టించిన కృత్రిమ మేధ మనిషి మేధనే కృత్రిమంగా మార్చివేయకుండా చూసు కోవాలిబీ ప్రపంచాన్నే మయసభగా మార్చి మాయావుల పరం చేయకుండా జాగ్రత్తపడాలి.

# మణిపూర్ శాంతిస్తుందా?



ఎట్టకేలకు మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్. బీరేన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. దాదాపు రెండేళ్లనాడు హత్యలూ, అత్యాచారాలూ, గృహదహనాలతో అట్టుడికి ప్రపంచవ్యాప్తంగా మన దేశ పరువు ప్రతిష్ఠలను మంటగలిపిన ఆ రాష్ట్రం 649 రోజులైనా ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. 2023 మే 3న రాష్ట్రంలో ప్రధాన తెగలైన మెయితీలకూ, కుకీలకూ మధ్య రాజుకున్న ఘర్షణలు చూస్తుండ గానే కార్చిచ్చులా వ్యాపించగా అధికారిక లెక్కల ప్రకారమే 260 మంది ప్రాణాలు కోల్పోయారు. 60,000 మంది ఇప్పటికీ తమ స్వస్థలాలకు వెళ్లలేక సహాయ శిబిరాల్లో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. భద్రతా బలగాల పహారా కొనసాగుతున్నా మెయితీలు, కుకీలు ఒకరి ప్రాబల్య ప్రాంతాల్లోకి మరొకరు ప్రవేశించే సాహసం చేయటం లేదు. అందువల్ల నిరుపేదల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింది. మణిపూర్ హింసాకాండ సాధారణమైనది కాదు. అనేకచోట్ల మహిళలను వివస్త్రలను చేసి, వారిపై అత్యాచారాలకు పాల్పడిన ఉదంతాలు దిగ్భ్రాంతికి గురిచేశాయి. పోలీసు స్టేషన్లపై, సాయుధ రిజర్వ్ బెటాలియన్ స్థావరాలపై దాడులకు దిగి తుపాకులు, మందుగుండు ఎత్తుకుపోయిన ఉదంతాలు కోకొల్లలు. ఈ మొత్తం హింసాకాండలో బీరేన్ సింగ్‌కు కేవలం నైతిక బాధ్యత మాత్రమే కాదు... నేరుగా ఆయన ఒక వర్గానికి వత్తాసుగా నిలిచారని అనేకులు ఆరోపించారు. ఇటీవల బయటపడి, ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్న సంభాషణల ఆడియో క్లిప్ ఆ ఆరోపణలకు మరింత బలం చేకూర్చింది. కొందరి మతిమాలిన చర్యలవల్లా, పాలకులకు సరైన అంచనా లేకపోవటంవల్లా శాంతి భద్రతలు చేజారే ప్రమాదం ఉంటుంది. కానీ మణిపూర్‌లో జరిగింది వేరు. ఘర్షణలను కుకీ మిలి టెంట్లకూ, కేంద్ర భద్రతా బలగాలకూ మధ్య సాగుతున్న లడాయిగా మొదట్లో బీరేన్ సింగ్ కొట్టి పారేశారు. కానీ దాన్ని అప్పటి రక్షణ దళాల చీఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ ఖండించారు. అవి రెండు తెగలమధ్య కొనసాగుతున్న ఘర్షణలేనని తేల్చిచెప్పారు. ఆ తర్వాత దశలో ఘర్షణలను ఆపడానికి ప్రయత్నిస్తున్న కేంద్ర భద్రతా బలగాలు ఒక వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నా యంటూ బీరేన్ నిందించారు. విషాదం ఏమంటే 21 నెలలు గడిచినా ఈనాటికీ పరిస్థితి పెద్దగా మారింది లేదు. వాస్తవానికి ఘర్షణలు చెలరేగిన కొన్ని వారాల తర్వాత 2023 జూన్‌లో బీరేన్‌సింగ్ రాజీనామాకు సిద్ధపడ్డారు. కానీ రాజ్‌భవన్ కెళ్లే దారిలో ఆయన మద్దతుదార్లు పెద్దయెత్తున గుమి గూడి అడ్డంకులు సృష్టించి వెనక్కు తగ్గేలా చేశారు. ఇన్నాళ్లకు తప్పుకున్నారు. ఈ పని మొదట్లోనే జరిగుంటే ఈపాటికి పరిస్థితులు మెరుగుపడేవి. సకాలంలో తీసుకోని నిర్ణయం ఊహించని విష పరిణామాలకు దారితీసే ప్రమాదమున్నదని చెప్పటానికి మణిపూర్ పెద్ద ఉదాహరణ. ఇంతకూ బీరేన్ రాజీనామాకు కారణం ఏమిటన్నది మిస్టరీయే. సుప్రీంకోర్టు ధర్మాసనం పరిశీల నలో వున్న ఆడియో టేప్ అందుకు దారితీసి వుండొచ్చని కొందరంటున్నా... మణిపూర్ అరాచకంలోకి జారుకున్నప్పటినుంచీ ఆయనకు సొంత పార్టీలో వ్యతిరేకత పెరుగుతూ వచ్చిందన్నది వాస్తవం. కేబినెట్ సైతం రెండుగా చీలింది. ఒక వర్గం మణిపూర్‌ను విభజించి తాముండే ప్రాంతా లను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించాలన్న కుకీల డిమాండ్‌ను సమర్థించగా, మరో వర్గం మణిపూర్ సమగ్రత కాపాడాలంటూ కోరుతూ వచ్చింది. బీజేపీ ఎమ్మెల్యేల్లో కొందరు అసెంబ్లీ స్పీకర్ సత్యవ్రతసింగ్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంఫాల్ హోటల్‌లో సమావేశమై బీరేన్‌ను సాగనంపటానికి వ్యూహం రచించగా, సోమవారం నుంచి ప్రారంభం కావాల్సిన అసెంబ్లీ సమావేశాల్లో సర్కారుపై అవిశ్వాస తీర్మానానికి కాంగ్రెస్ నోటీసులిచ్చింది. బీరేన్ తప్పుకున్నాక అసెంబ్లీ సమావేశాలను గవర్నర్ రద్దుచేశారు. బీజేపీ అధిష్టానం అండదండలుంటే అవిశ్వాస తీర్మానానికి బీరేన్ జడిసేవారు కాదు. ఎందుకంటే తొలి ఏలుబడిలో మూడుసార్లు అవిశ్వాస తీర్మానం వచ్చిపడినప్పుడు అసెంబ్లీలో తగినంత బలం లేకున్నా సునాయాసంగా బయటపడిన చరిత్ర బీరేన్‌ది. దేశానికి బలమైన రాజ్యాంగం ఉన్నా మణిపూర్‌లో కొనసాగుతున్న దారుణ హింసను అన్ని వ్యవస్థలూ చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయాయి. అది మన దేశంలో అంతర్భాగమని, అక్కడి ప్రజలు కూడా ఈ దేశ పౌరులేనని గుర్తించనట్టే ప్రవర్తించాయి. గవర్నర్ మొదలుకొని న్యాయవ్యవస్థ వరకూ అందరికందరూ మౌనంగా మిగిలారు. ఇలాంటి సమయాల్లో జోక్యం చేసుకోవాల్సిన కేంద్రం తన కర్తవ్యాన్ని మరిచింది. పార్లమెంటులో ఈ సమస్య ప్రస్తావనకొచ్చినప్పుడల్లా అధికార, విపక్ష సభ్యులు పరస్పరం ఆరోపణలు చేసుకోవటం మినహా జరిగిందేమీ లేదు. కనీసం ఇప్పుడైనా అందరూ కదిలి క్షతగాత్రగా మిగిలిన మణిపూర్‌లో ఉపశమన చర్యలు తీసుకుంటారా మాయమైన మనుషులు, ధ్వంసమైన ఇళ్లు, ఛిద్రమైన బతుకులు, మానప్రాణాలు తీసే మృగాళ్ల, జీవిక కోల్పోయి ఎలా బతకాలో తెలియక కుమిలిపోతున్న కుటుంబాలు - మణిపూర్ వర్తమాన ముఖచిత్రం ఇది. అందుకే ఆయుధాలు సమకూర్చుకుని అధికారంలో ఉన్నవారి అండదండలతో ఇన్నాళ్లనుంచీ రెచ్చిపోతున్న ముఠాల ఆటకట్టించటం తక్షణావసరం. అసెంబ్లీని సస్పెండ్ చేసి తాత్కాలికంగా రాష్ట్రపతి పాలన విధిస్తారో, మరెవరినైనా ముఖ్యమంత్రి పీఠంపై ఎక్కిస్తారో ఇంకా తేలాల్సేవుంది. ఏం జరిగినా ముందు చట్టబద్ధ పాలనపై ప్రజలకు విశ్వాసం కలిగించే చర్యలు తీసుకోవటం అధికార యంత్రాంగం కర్తవ్యం. అప్పుడే శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయి. సంక్షుభిత మణిపూర్ మళ్లీ చివురిస్తుంది.

# ఇది...అవమానమే!



కరడుగట్టిన నేరస్తుల్లా చేతులు, కాళ్లకు సంకెళ్లు.. సరుకుల రవాణా చేసే సైనిక విమానాల్లో కుక్కేసిన మూటల్లా సుమారు ముప్పై గంటలకు పైగా ప్రయాణం.. ఇది మన దేశ వలసదారుల తరలింపుపై అమెరికా అమానుష వైఖరి. ఒక వైపు భారత్‌తో తమకు స్నేహ సంబంధాలున్నాయని చెబుతూనే మనవారిని అవమానకరంగా, అమానవీయంగా మన దేశానికి పంపింది. అయినా 'మేరా భారత్ మహాన్' అని ఉపన్యాసాలు దంచే మోడీ గొంతు మాత్రం కనీసంగా కూడా పెగల్లేదు. పైగా, అక్రమ వలసలు కాబట్టి ఈ గెంటివేతను సగౌరవంగా స్వాగతిస్తున్నట్టు విదేశాంగ మంత్రి జైశంకర్ ఘనంగా పార్లమెంట్‌లోనే ప్రకటించారు. అమెరికా అమానవీయ వైఖరికి నిరసనగా ప్రతిపక్షాలు పార్లమెంటును స్తంభింపచేయడం భారత ప్రజల మనోభావాల వ్యక్తీకరణే! ట్రంప్ తన తలతిక్క నిర్ణయాలతో మన దేశ ప్రయోజనాలకు చిల్లు పెడుతున్నా సరే, చిన్నపాటి స్పందన కూడా చూపనిది మన ప్రధాని మోడీనే. అనేక దేశాలు వలసదారులైన తమ ప్రజల పట్ల అమెరికా అమానుష చర్యల్ని వ్యతిరేకించాయి. కానీ మన "విశ్వగురు" మాత్రం ఆ సాహసం చేయలేకపోయారు. కొలంబియా లాంటి దేశాలకు ఉన్న తెగువ, ధైర్యం కూడా మన ప్రధానికి లేవా? ప్రశ్నించడం చేతకాదా? అన్న సందేహాలు కలుగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడి ఆలోచనలు, నిర్ణయాలు, చర్యలు అనాగరికం అనడానికి ఇదొక ఉదాహరణ మాత్రమే. ట్రంప్ నిర్ణయాలు ఆ దేశాన్ని గొప్పగా మారుస్తాయో లేదో గానీ ఇతర దేశాల రాజకీయ, ఆర్థిక, భౌగోళిక స్థితుల్ని తలకిందులు చేస్తున్నాయి. ఆ దేశం ఎదుర్కొంటున్న సమస్యపై అధ్యక్షుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపడం. ఒకప్పుడు వలసల్ని ప్రోత్సహించడం ద్వారా ప్రపంచ ఆర్థిక శక్తిగా మారిన దేశం అది. నేడు అదే వలసల్ని అరికట్టాలని అనుకోవడం కేవలం వారి స్వార్థమే. అక్రమంగా వచ్చిన వాళ్ళని ఆపడం, వెనక్కి పంపించడంలో ఎవరికీ ఆక్షేపణ, అభ్యంతరం ఉండనక్కర లేదు. కానీ వారిని పంపిన తీరే అమానవీయం. తాము కఠినంగా ఉన్నామని చెప్పుకోడానికి ఇంత తీవ్రంగా వ్యవహరించనక్కరలేదు. మన దేశం ఈ విషయమై అభ్యంతరం వెలిబుచ్చి, వారిని ఉన్నంతలో మర్యాదగా తీసుకురావడానికి కృషి చెయ్యాల్సింది. ఆ దిశగా మన ప్రభుత్వం ఆలోచన కూడా చేయకపోవడం శోచనీయం. మొన్న బుధవారం అమృత్‌సర్‌కు తిరిగొచ్చిన వారందరూ మెరుగైన ఉపాధికోసం అమెరికా బాటపట్టినవాళ్లే. ఆస్తులు తాకట్టుపెట్టి, అందిన చోటల్లా అప్పులు చేసి ఏజెంట్లకు డబ్బులు ధారపోసి మరీ అక్కడికి వెళ్లారు. అలా ఏ దేశంలోకైనా దొడ్డిదారిలో ప్రవేశించడం సమర్థనీయం కాదు. అలాంటి వారిని తిప్పి పంపడంలో కర్కశత్వం ప్రదర్శించడమూ సమంజసం కాదు. యుద్ధఖైదీల పట్ల కూడా అమానుషంగా వ్యవహరించరాదన్నది నాగరిక ప్రపంచ కట్టుబాటు. ఈ కట్టుబాట్ల సంగతి అటుంచితే కనీస మానవత్వం కూడా చూపించని ట్రంప్ సర్కారు పోకడలు గర్హనీయమైనవి! స్వదేశీ దోపిడీ ప్రభుత్వ విధానాలపై ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం పోరాడడానికి బదులు విదేశీ వ్యామోహంతో లక్షలాది మంది విద్యాధిక యువతీ యువకులు అమెరికా, యూరోప్, కెనడా, ఆస్ట్రేలియా వంటి సుదూర దేశాలకు వెళ్లడం తెలిసిందే. దేశం విడిచి వెళ్ళడానికి ప్రధాన కారణం కుహనా స్వదేశీ పాలక వర్గాల విధానాలే! అలా వెళ్లిన మన యువతకు పరాయి నేలపై ఎన్ని అవమానాలో, ఎన్నెన్ని పరాభవాలో! నేడు ట్రంప్ అధికారానికి రావడంతో అవి పరాకాష్టకు చేరాయి. అక్రమ వలసదార్ల వల్ల అమెరికన్ కార్పొరేట్లు ఇన్నాళ్లు భారీ లాభాలు గడించారు. వారి రంగు నలుపైనా, చట్టం అక్రమ వలసదార్లని చెప్పినా, వారి సాంకేతిక నైపుణ్యం అమెరికన్ కార్పొరేట్లకి అంటరానిది కాదు. ట్రంప్ సర్కార్ వచ్చాక మన వాళ్ళను క్రిమినల్స్ లా వేటాడి నిర్బంధించింది. సంకెళ్ళతో అమెరికా సైనిక విమానాల్లో కుక్కి అమృత్‌సర్‌లో పడదోసి వెళ్ళింది. అది ఆ 104 మందిని కాదు, 140 కోట్ల భారత ప్రజల్ని అవమానించడమే. మోడీ, బీజేపీ వల్లె వేస్తున్న 'వికసిత భారత్'లో నిరుద్యోగం భయంకర స్థాయికి చేరుకుంది. ప్రధాని అభ్యర్థిగా 2014 ఎన్నికల్లో యువతకు మోడీ ఇచ్చిన ప్రధాన హామీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు. ఇప్పటి వరకు ఒక్క కొత్త ఉద్యోగం కూడా ఇవ్వలేదు. ఇచ్చి ఉంటే నిరుద్యోగిత ఎందుకు కట్టలు తెంచుకుంటుంది? స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా నినాదాలు గాలిలో కలిశాయి. చివరికి ఎక్కడిదాకా వచ్చిందంటే, విధిలేక వీధుల వెంట పకోడీలు అమ్ముకునే పని కూడా ఉపాధి, ఉద్యోగం కిందికే వస్తుందనే స్థాయికి ప్రధాని భాష్యాలు చెప్తున్నారు. దేశాన్ని ముందుకు నడిపించాల్సిన యువత ఉపాధి లేక నిరాశ నిస్పృహలతో బలవన్మరణాలకు పాల్పడుతున్న ఘటనలనేకం. బీజేపీ ప్రచారం చేసుకునే 'అచ్ఛేదిన్' వచ్చి ఉంటే ఇంత మంది యువత విదేశాలకు సక్రమంగానో, దొడ్డి దారినో వెళ్లాల్సిన పరిస్థితి వచ్చేది కాదు కదా? ఈ తర్కాన్ని యువత గ్రహించాలి.